ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 06, సెప్టెంబర్ 2025 16 పేజీలు



## గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సర్వం సిద్ధం

16వ పేజీలో...



# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి

- భద్రాద్రికి తరలి వస్తున్న బొజ్జ గణపయ్యలు
- నేడు భారీగా తరలి వచ్చే అవకాశం
- పకడ్బందీ చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం
- 250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు
- అనునిత్యం సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ

**భద్రాచలం, ప్రభాతవార్త :**
పవిత్ర గౌతమీ నది ఉన్న భద్రాచలం వద్దకు బొజ్జ గణపయ్యలు తన మహోత్సవాలలో భాగంగా చివరి ఘట్టమైన నిమజ్జనోత్సవ కార్యక్రమానికి తరలి వస్తున్నారు. ఈ నెల 7వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం ఉండడంతో ముందుగానే నిమజ్జనం చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర నలుమూలల నుంచి



16 లో..

అధిక సంఖ్యలో విఘ్నేశ్వరులు భద్రాచలం దారి పట్టారు. ఈ క్రమంలో పోలీసులు ప్రత్యేక రూట్‌మ్యాప్‌ను తయారు చేశారు. విఘ్నేశ్వరుల వాహనాల వలన ట్రాఫిక్ సమస్యలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. సుమారు 250 మంది పోలీసులు పట్టణ వ్యాప్తంగా, గోదావరి నది తీర ప్రాంతాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు.



# పకడ్బందీగా.. పంటల సర్వే

2 లో..

- అక్టోబర్ 25 నాటికి సర్వే పూర్తి చేసేలా చర్యలు
- నవంబర్ 5 న తుది జాబితా విడుదల
- ముగిసిన రైతు బీమా పథక దరఖాస్తుల గడువు

**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి, ప్రభాతవార్త**
రైతుల సంక్షేమానికి ప్రభుత్వము వినూత్న పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో తెలంగాణలో ఎక్కువ శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. భూమిని నమ్ముకున్న అన్నదాత ఆరుగాలం కష్టించి వివిధ పంటలు సాగు చేస్తూ వ్యవసాయ ఉత్పత్తుల పెంపునకు దోహదపడుతున్నాడు. అన్నదాత లేకపోతే అన్నం దొరకటం కష్టం. అన్నదాత ఆరోగ్యంగా ఉంటే ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉంటారు. రాష్ట్రంలో ప్రభుత్వాలు అన్నదాత సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తారు. ఈ క్రమంలోనే రుణాల

# ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహం

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- క్లస్టర్, మండల స్థాయిలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళిక
- క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే విద్యార్థులకు స్టేడియంలో ప్రత్యేక శిక్షణ
- ఖమ్మం జిల్లాలో మంచి స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి
- పాఠశాలలో క్రీడల నిర్వహణపై పి.డి., పిఈటి, కోచ్ లతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



2 లో..

# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

మహోత్సవాల నాటి నుంచి నేటి వరకు సుమారు 2000వేల విఘ్నేశ్వర ప్రతిమలు భద్రాద్రి రానున్నాయన్న అంచనాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అపశృతులకు తావు ఇవ్వకుండా తగిన ప్రణాళికలను రూపొందించారు. కాగా నిమజ్జనం ఘాట్ వద్ద అగ్నిమాపక, నీటి పారుదల, రెవెన్యూ, గ్రామపంచాయతీ, ఆరోగ్యశాఖ, ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసు శాఖ ల సమన్వయంతో ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నారు.

కాగా నిమజ్జన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజులు సమీక్షిస్తున్నారు. నిమజ్జనం చేసే ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక నిఘా ఉంచారు. ప్రధాన వీధుల్లోని నిఘా నేత్రాలను జిల్ల పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు.

అక్కడి నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గజ ఈతగాళ్ళు , లైఫ్ జాకెట్లు, అత్యవసర సేవలను కిక్ రెస్పాన్స్ బృందాలను సిద్ధంగా ఉంచారు. నిమజ్జనం నిమిత్తం ఐదు క్రేన్‌లు, రెండ్ ఎక్స్‌కవేటర్లు, డోజర్, రెండు లాంజీలు, ఎనిమిది బోట్లు సిద్ధంగా ఉంచారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అధికారులు సైతం స్నానాలఘాట్, నిమజ్జన ఘాట్‌ల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.

**-నిమజ్జనానికి వచ్చే దారిది ...**

సారపాక నుంచి భద్రాచలం వచ్చే మండప నిర్వహక సభ్యులు తమ వాహనాలను నూతన బ్రిడ్జి మీదుగా తీసుకుని వచ్చి అంబేద్కర్ సెంటర్ మీదుగా కూనవరం రోడ్డుకు మలిపి అదే రోడ్డులో గల డిగ్రీ కళాశాల పక్కన ఉన్న సందులో గోదావరి కరకట్ట మీదుగా నిమజ్జనం ఘాట్‌కు చేరాలి. ఎటపాక మీదుగా వచ్చే వాహనాలు నేరుగా కూనవరం రోడ్డు మీదుగా వచ్చి డిగ్రీ కళాశాల పక్కన ఉన్న సందులో గల కరకట్ట మీదుగా నిమజ్జనం ఘాట్‌కు తీసుకుని వచ్చి అక్కడ ఉన్న వాహనం క్రేన్‌ల సహాయంతో వాహనంపై ఆశీనులు అయిన తమ తమ విఘ్నేశ్వర ప్రతిమలను అధికారుల సూచించిన స్థలంలో దింపి అధికారులకు అప్పజెప్పాలి.

**-నేడు మద్యం దుకాణాలు బంద్**

నేడు విఘ్నేశ్వర నిమజ్జనోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం 6 గంటలకు మద్యం దుకాణాలు మూసివేయాలని పట్టణ సీఐ నాగరాజు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ రహిమున్నీసాభేగంలు ఆదేశించారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శించి గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# పకడ్బందీగా పంటల సర్వే

(మొదటి పేజీ తరువాయి..)

మాఫీ, కొత్తగా స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు అందించడం, సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందజేయడం, విత్తనాలు, ఎరువులు అందించడంతోపాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పించి రైతుల అభివృద్ధికి ప్రభుత్వాలు పాటు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వము మరో అడుగు ముందుకు వేసి పంటల సర్వే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఎంతమంది రైతులు ఉన్నారు, ఎన్ని ఎకరాలలో ఏ ఏ పంటలు సాగు చేశారు, తదితర అంశాలన్నీ సర్వేలో పరిశీలించి సర్వే నెంబర్ల వారీగా వివరాలను నమోదు చేయనున్నారు. సూర్యాపేట జిల్లాలో సోమవారము పంటల సర్వే కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రారంభమైంది. వ్యవసాయ విస్తరణ అధికారులు ఆయా గ్రామాలలో సర్వే ప్రారంభించారు. ఒక్కొక్క క్లస్టర్ లో 2000 ఎకరాల చొప్పున డిజిటల్ చేసి మిగిలినవి సాధారణ సర్వే చేసేలా వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక రూపొందించారు. అక్టోబర్ 25 నాటికి పంటల సర్వే పూర్తి చేసి అదే నెల 27న గ్రామపంచాయతీలలో వివరాలను ప్రదర్శిస్తారు. పంటల నమోదులో తప్పులు చోటు చేసుకుంటే మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం కూడా కల్పించారు. మార్పుల చేర్పుల అనంతరము పంటల సర్వేకు సంబంధించి తుది జాబితాను నవంబర్ 5 న విడుదల చేస్తారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాస్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తున్నారు. ఇంతకుముందు చేసిన సర్వేలో పలు లోపాలు ఉండడంతో గుర్తించిన కేంద్ర ప్రభుత్వము డిజిటల్ సర్వే చేయాలని ఆదేశించింది. పంట చేతికి వచ్చిన తర్వాత ఉత్పత్తులను పరిశీలిస్తే తేడా వస్తుంది. దీంతో పకడ్బందీగా పంటల సర్వే చేయాలని కేంద్ర ప్రభుత్వము ఆదేశించటంతో రాష్ట్రంలో పంటల సర్వేకు శ్రీకారం చుట్టారు. డిజిటల్ సర్వేలో వ్యవసాయ విస్తరణ అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించాలి. ఈ క్రమంలో ఖచ్చితమైన రిపోర్టు అందుతుంది. అందుకు అనుగుణంగా ఉత్పత్తులను కూడా గుర్తించే అవకాశం కలుగుతుంది. క్షేత్రస్థాయిలో ఏఈవోలు పంటలను పరిశీలించినప్పుడు వాస్తవాలు తెలుస్తాయి. ఖచ్చితమైన సమాచారాన్ని రాబట్టవచ్చు. అయితే కొన్ని గ్రామాలలో డిజిటల్ పంటల సర్వే చేయనున్నారు. మరికొన్ని గ్రామాలలో సాధారణ సర్వే గతంలో మాదిరిగానే చేస్తారు. ప్రతి క్లస్టర్ పరిధిలో 2 వేల ఎకరాలలో డిజిటల్ పంటల సర్వే చేపట్టాలి. క్లస్టర్‌లో పురుష ఏఈవోలు రెండు వేల ఎకరాలు, మహిళా ఏఈఓ లు 18 వందల ఎకరాల్లో సర్వే చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. వ్యవసాయ సిబ్బంది గ్రామాల్లో పంటల సర్వే చేసేటప్పుడు వివరాల నమోదు తో పాటు ఫోటోలు తీసి అప్లోడ్ చేయాలి. సర్వే నెంబర్ తో పాటు రైతు పేరు,ఆధార్ నెంబర్ ,మొబైల్ నెంబర్ నమోదు చేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా రైతు ఎన్ని ఎకరాలలో పంటలు సాగు చేశారు వివరాలు సైతం రైతుల మొబైల్స్ కు వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నారు. పంటలు సాగు చేయకపోతే నో క్రాప్ అని నమోదు చేయాలి.

ప్రభుత్వ ఆదేశాల మేరకు అనుకున్న సమయంలోపే పంటల సర్వే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ సర్వే తో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. ప్రతి రైతు తమ పంటల వివరాలను నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ సిబ్బంది కోరుతున్నారు. ఇది ఇలా ఉండగా రైతుల సంక్షేమ కార్యక్రమంలో భాగంగా రైతు బీమా పథకానికి దరఖాస్తుల గడువు ముగిసింది. ఈ మధ్యకాలంలో పట్టాదారు పాస్ పుస్తకం ఉన్నవారు పదకంలో చేరని వారు, 19 సంవత్సరాల వయస్సు నిండిన వారు సవరణల నిమిత్తం దరఖాస్తు చేసుకునేందుకు గత నెల 13వ వరకు అవకాశం ఇచ్చారు. దరఖాస్తులను అదే నెల 14 వరకు వ్యవసాయ సిబ్బంది ఆన్లైన్ ద్వారా ప్రభుత్వానికి పంపారు. 59 సంవత్సరాలు నిండిన వారిని పథకము నుంచి తొలగించారు. ఆగస్టు 15వ తేదీ నుంచి సంవత్సరం పాటు రైతులకు రైతు బీమా పథకం వర్తిస్తుంది. పథకంలో నమోదు చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేశారు. రైతులను చైతన్యపరిచారు. ఈ పథకంలో నమోదైన రైతుల ప్రీమియమును రాష్ట్ర ప్రభుత్వమే జీవిత బీమా సంస్థకు చెల్లిస్తుంది. పథకంలో నమోదయి ఏ కారణంతో అయినా రైతు మృతి చెందితే కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమా పరిహారం చెల్లిస్తారు. 2018లో ప్రారంభించిన ఈ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 5369 మంది రైతులు మృతి చెందగా వీరికి బీమా పరిహారం అందించారు. కొంతమంది బీమా పరిహారం ఇంకా అందాల్సి ఉంది. 202425 సంవత్సరానికి సంబంధించి జిల్లాలో మృతి చెందిన కొంతమంది రైతులకు బీమా పరిహారము చెల్లించాల్సి ఉందని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహం

**ఖమ్మం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల ప్రోత్సాహానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పాఠశాలలో క్రీడల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిఈటి, కోచ్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ..పాఠశాలల్లో చదువుపై అధికంగా దృష్టి సారించడం వల్ల క్రీడలు ఆడటం పట్ల విద్యార్థులకు కొంత ఆసక్తి తగ్గిందని అన్నారు. విద్యార్థులు ఫిజికల్ ఫిట్నెస్ తో ఉండటం, క్రీడలు ఆడటం చాలా కీలకమని అన్నారు. జిల్లాలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతి ఒక్క విద్యార్థికి వారానికి 150 నిమిషాలు ఫిజికల్ యాక్టివిటీ తప్పని సరిగా చేసేలా చూడాలని అన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థులతో ఫిజికల్ యాక్టివిటీ, క్రీడలకు సంబంధించి రికార్డు మెయింటైన్ చేయాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలకు క్రికెట్ కిట్లు, వాలీబాల్ కిట్లు, డంబెల్స్, ఇతర క్రీడా పరికరాలను పంపిణీ చేశామని అన్నారు. పాఠశాలల్లో ఉన్న ఖాళీ స్థలం, గ్రౌండ్ లెవెలింగ్ స్థానిక సంస్థల సహకారంతో చేపట్టాలని అన్నారు. విద్యార్థులు రెగ్యులర్ గా క్రీడలు ఆడితే చదువులో కూడా బాగా శ్రద్ధ పెట్టే అవకాశం ఉంటుందని అన్నారు. జిల్లాలో క్లస్టర్, మండల స్థాయిలలో క్రీడా పోటీల నిర్వహణకు ప్రణాళికలు తయారు చేయాలని, పిల్లల మధ్యలో స్నేహ పూర్వక పోటీ పెరిగేలా చూడాలని, ప్రతి విద్యార్థికి క్రీడా స్ఫూర్తి అందాలని అన్నారు. క్రీడా పోటీలలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తున్న విద్యార్థులను ఎంపిక చేసి జిల్లా స్టేడియంలో ప్రత్యేక శిక్షణ అందించి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు పంపాలని అన్నారు. మన జిల్లాలో విద్యార్థుల మధ్య స్పోర్ట్స్ కల్చర్ వచ్చేలా కృషి చేయాలని అన్నారు. పాఠశాల కరికులంలో క్రీడలు భాగస్వామ్యం అయ్యేలా చూడాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతుల వారీగా క్రీడల నిర్వహణకు టైం టేబుల్ తయారు చేయాలని, ప్రతి పాఠశాలలో స్పోర్ట్స్ కమిటీ ఏర్పాటుకు మార్గదర్శకాలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖాధికారి సునీల్ రెడ్డి, పి.డి.లు, పి.ఈ.టీలు, స్పోర్ట్స్ స్టేడియం కోచ్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన పనులతో నగరంలో సమర్థవంతమైన సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలను గుర్తించి ప్రతిపాదనలు అందించాలి**

**ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి**

**ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ లో పర్యటన శిథిలావస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాల భవనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, ప్రజలు స్వచ్ఛందంగా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. నగరంలోని 57వ డివిజన్ లో కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ ఆగస్త్య లతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా రమణగుట్ట, వికలాంగుల కాలనీ



ప్రాంతాలలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. త్రాగునీరు, విద్యుత్, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు, ఖాళీ ప్రాంతాలు తదితర అంశాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను చూసి చెత్త పేరుకొని పోకుండా ఏర్పాటుకు సంబంధిత స్థల యజమానికి తెలియజేయాలని అధికారులకు ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని మున్సిపల్ సిబ్బందికి సూచించారు. వికలాంగుల కాలనీలో శిథిలావ్యస్థలో ఉన్న బాలకార్మిక ప్రత్యేక పాఠశాలను పరిశీలించారు. అక్కడే వున్న ఇంగ్గీష్ మీడియం ప్రాథమిక పాఠశాల భవనం ను తొలగించి మొత్తం స్థలంలో ఆధునికమైన ప్లే స్కూల్, ఆంగన్వాడి కేంద్రం, పిల్లలకు ఆట వస్తువులు ఏర్పాటు చేయడానికి, కొత్త భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని మునిసిపల్ ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం ఇంగ్లీషు మీడియంలోని స్థానిక పిల్లలకు విద్యా బోధనకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ... ప్రజలంతా తమ ఇళ్ల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో నీళ్లు తొలగించాలని అన్నారు. దోమల లార్వా పెరగకుండా నివారించేందుకు నీటి నిల్వలపై అయిల్ బాల్స్, తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఖాళీ ప్రైవేటు ప్లాట్లు, భూముల యాజమానులు తమ భూముల్లోని చెత్త, పిచ్చి మొక్కలు తొలగించకపోతే జరిమానాలు విధించి, ఆ డబ్బుతో శుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. ప్రతి రోజు శానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే గుంటలు పూడ్చాలని, సైడ్ కాల్వల నిర్మాణం సాధ్యంకాని చోట ఇంకుడు గుంటలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా స్థానిక కార్పోరేటర్ రఫిదా బేగం ముస్తఫా, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలు మంజులకు ఉత్తమ అవార్డు

*కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*



కామేపల్లి గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయురాలు మాలోత్ మంజుల ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ప్రశంస పత్రం అందుకున్నారు. శుక్రవారం ఐటిడిఏ కార్యాలయంలో జరిగిన గురు పూజోత్సవంలో ఐటీడీఏ పీవో చేతుల మీదుగా మంజుల ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. కారేపల్లి మండలం సూర్యతండకు చెందిన మాలోత్ మంజుల కామేపల్లి ఆశ్రమ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా సాంఘిక శాస్త్రం బోధిస్తున్నారు. మంజుల మూడు ఏళ్లుగా ఆ సబ్జెక్టులో ఎస్ఎస్సి లో విద్యార్థినిలు నూరు శాతం ఫలితాలు సాధించారు. దీంతో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకోవటం జరిగింది. వృత్తి పట్ల నిబద్ధతగా పని చేస్తూ విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధికారుల మన్నల ను పొందారు. మంజులకు ఉత్తమ అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందన లు తెలిపారు.

## జర్నలిస్ట్ బాబురావుకు గౌరవ డాక్టరేట్ ప్రధానం



*కొణిజర్ల సెప్టెంబర్ 5 ప్రభాత వార్త:*

ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ఇండియన్ జర్నలిస్టు యూనియన్ (ఐజేయూ) ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు ఆంధ్ర ప్రభ రిపోర్టర్ మోటపోతుల బాబురావుకి అరుదైన గౌరవం దక్కింది. శుక్రవారం ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంలో ద్వారకా నగర్ పబ్లిక్ లైబ్రరీలో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో బాబురావుకు డాక్టరేట్ తో పాటు, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నేషనల్ అవార్డు అందుకున్నారు. డే స్ప్రింగ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీలు అమెరికా ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ అవార్డులను పొందారు. ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రధాన బాధ్యులు వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఆమోస్ జేమ్స్ చేయూత సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వైయస్ చిన్నారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అతిరథ మహారాజుల సమక్షంలో ఈ అవార్డులను పొందారు. ఈ సందర్భంగా బాబురావు మాట్లాడుతూ సామాన్యుడైన నాకు ఇంత గొప్ప గౌరవ డాక్టరేట్ తో పాటు జాతీయ అవార్డు రావడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని చెప్పారు. ఈ అవార్డులతో నా బాధ్యత మరింత పెరిగిందని రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలతో పాటు సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు పొందేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ అవార్డులను తమ తల్లిదండ్రులకు తమ సతీమణికి తమ కుటుంబ సభ్యులకు తమ గ్రామానికి అంకితమిస్తున్నట్లు బాబురావు చెప్పారు. సహకరించిన ప్రతి ఒక్క ఆత్మీయులకు బంధువులు మిత్రులు స్నేహితుల పుర ప్రముఖులకు కృతజ్ఞతలు చెప్పారు.

## లంపీ స్కిన్ వ్యాధి సోకకుండా పశువులును కాపాడాలి..

*తమ్మిశెట్టి కొణిజర్ల సెప్టెంబర్05 ప్రభాత వార్త:*



పశువులకు లంపి స్కిన్ వ్యాధి సోకి మరణించకుండా పశువులు కాపాడాలని తెలంగాణ రాష్ట్ర పాడి రైతుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు శుక్రవారం చిన్న గోపతి గ్రామంలో లంపి స్కిన్ వ్యాధి సోకిన పశువులను పరిశీలించారు పశువులు లంపి స్కిన్ వ్యాధి రావడంతో పశువులు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పశు వు వైద్య శాఖ అధికారులు స్పందించి పశువులు కు తక్షణమే ఉచితంగా మందులు వైద్యం అందించాలని వారు అధికారులు కోరారు వీరితోపాటు రైతు సంఘం మండల అధ్యక్షులు డేరంగుల లక్ష్మయ్య బండారు కొరువీరు పశువులు రైతులు పాల్గొన్నారు.

## మోడి చిత్రపటానికి బిజేపి పాలాభిషేకం



*తల్లాడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ 25 శాతం ఉన్న పన్నును 15 శాతానికి తగ్గించడం పట్ల బిజేపి అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రింగ్‌రోడ్డు సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో నాగులు మాట్లాడుతూ సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో

## ఘనంగా వినాయకుని నిమజ్జనం




*తల్లాడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

గత తొమ్మిది రోజుల నుండి తల్లాడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రులు నేటితో ముగిశాయి. ఈ సందర్భంగా శుక్రవారం రాత్రి వినాయక నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్‌సి కళ్యాణ మండపం వద్ద నిర్వహించిన గణేష్ ఉత్సవ నిర్వహణ కమిటి ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాల్లో పాల్గొని నిమజ్జన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. నిమజ్జన కార్యక్రమం సంధర్భంగా మహిళలు పాల్గొని కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఊరేగించగా, మహిళలు పెద్ద సంఖ్యలో కోలాట నృత్యాలతో ఆడుతూ ముందుకు సాగారు.

## కామేపల్లి లో ముమ్మరంగా ఫాగింగ్

*కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త*

:కామేపల్లి పంచాయతీ పరిధిలోని కామేపల్లి, గోపాలపురం, కొత్రతండా, పెద్ద లచ్చ తండా లలో శుక్రవారం రాత్రి ముమ్మరంగా ఫాగింగ్ నిర్వహించారు. ఎంపీడీవో జీ.రవీందర్, పంచాయతీ స్పెషల్ ఆఫీసర్



బి.తారా దేవి ఆదేశాల మేరకు స్థానిక పంచాయతీ కార్యదర్శి నరసింహ సారథ్యంలో పంచాయతీ సిబ్బంది దోమల నివారణకు గాను ఫాగింగ్ నిర్వహించారు. వర్షాకాలం దృష్ట్యా ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మురికి నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు పాటించాల ని కోరారు. తాజా ఆహార పదార్థాలను తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పంచాయతీ కార్యదర్శి నరసింహ ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది శీలపాక శేషయ్య, కన్నెబోయిన హనుమంతరావు, అజ్మీర రమేష్, అజ్మీర నవీన్, అజ్మీర భక్తీయా, పెరుగు శ్రీను, స్థా నికులు పాల్గొన్నారు.

## కామేపల్లి లో గణేశునికి ప్రత్యేక పూజలు

*కామేపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

సాయిబాబా మందిరం ఆవరణంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద వినాయకునికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు, సభ్యులు, భక్తులు నవరాత్రి ఉత్స వాల సందర్భంగా అత్యం త భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం సాంప్రదాయబద్ధంగా గ్రామ వీధుల్లో మేళ్ల తాళాలతో డప్పు వాయిద్యా లతో ఊరేగించి నిమజ్జనం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఎర్ర నాగార్జున్, మొండ్రు పుల్లయ్య గురుస్వా మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో భక్తులు మొండ్రు రమణమ్మ, మొండ్రు రవళి, భూక్యా సాంబాయి, అజ్మీరజ్యోతి, నాగభార్గవి, గునిగంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



*కారేపల్లి: సెప్టెంబర్5 ప్రభాతవార్త*

కారేపల్లి పాత పోస్ట్ ఆఫీస్ సెంటర్ కు చెందిన ఆటో డ్రైవర్ తురక సర్వేశ్వరరావు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. సర్వేశ్వరరావు మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్(టోనీ) సర్వేశ్వరరావు కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. వృత్తిరీత్యా ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే సర్వేశ్వరరావు, చిన్న వయసులోనే మృతి చెందటంతో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు కొంతమేర ఆర్థికసాయం చేసినట్లు టోనీ తెలిపారు. టోనీ వెంట మండల మైనార్టీ అధ్యక్షుడు తాజుద్దీన్, నాగవెల్లి ప్రభాకర్, షరీఫ్, గని, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో ప్రేమజంట బలవన్మరణం

*భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :*



ప్రేమ జంట బలవన్మరణానికి పాల్పడిన సంఘటన శుక్రవారం ఉదయం భద్రాచలంలో చోటుచేసుకుంది. వివరాలలోకి వెళితే ... పట్టణంలోని గోదావరి కరకట్ట సమీపంలో గల భాగ్యలక్ష్మి రెస్ట్‌రూమ్ రెసిడెన్సీలోని రూమ్ నెంబర్ 202లో కుక్కునూరు మండలానికి చెందిన నడిపింటి రవి (37), మైనర్ బాలిక (16) ఇరువురు శుక్రవారం ఉదయం పురుగుల మందు సేవించారు. దీంతో రూమ్‌లో నుంచి ఎటువంటి అలికిడి లేకపోయే సరికి లాడ్జీ సిబ్బంది కి అనుమానం వచ్చి తెలుపులు తెరిపించి చూడగా అపస్మారక స్థితిలో ఇరువురిని గమనించి హుటాహుటిన ఇద్దరిని అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే రవి మరణించగా, కొన ఊపిరితో బాలిక ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. బాలికను ఐసీయూలోకి తరలించి చికిత్స అందిస్తుండగా తాను కూడా తుది శ్వాస విడించింది. దీంతో బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తన తండ్రి తెలిపిన వివరాల ప్రకారం ... అశ్వాపురం మండలం పాములపల్లి గ్రామానికి చెందిన నా కూతురు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏలూరు జిల్లా కుక్కునూరు మండలం పెద్దరావిగూడెం గ్రామానికి చెందిన నడిపిండి రవి (37) అనే పెండ్లి అయిన వ్యక్తితో ప్రేమలో పండిందని, గతంలో కూడా సదరు వ్యక్తిపై అశ్వాపురం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఫోక్సో కేసు నమోదు అయ్యి 45 రోజులు జైలు శిక్ష సైతం అనుభవించాడని, మరలా వీరు కలుస్తున్నారని, ఈ విషయం మాకు తెలుస్తుందనే భయంతో భద్రాచలం వచ్చి పురుగుల మందు సేవించి మరణించిదని పేర్కొని ఉంది. ఇట్టి సంఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు సంఘటన జరిగిన ప్రదేశానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్సై రామకృష్ణ తెలియజేశారు.

## నూతనకల్‌లో గణేష్ లడ్డూ వేలం 1,12,000-/



*తల్లాడ, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త*

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో గణేష్ లడ్డూ రికార్డు స్థాయిలో వేలం దక్కించుకున్నారు. నూతనకల్‌కు చెందిన నల్లజాల శ్రీనివాసరావు, సుజాత దంపతులు 12 కేజీల లడ్డూను లక్షా పన్నెండు వేల రూపాయలకు దక్కించుకోవడంతో గ్రామస్థులు అభినందించారు. గ్రామీణ స్థాయిలో లడ్డూ ధర లక్ష రూపాయలకు పెరగడంతో చర్చనీయాంశంగా మారింది.

# బ్రిలియంట్ లో ఘనంగా ఉపాధ్యాయ దిన దినోత్సవ వేడుకలు

**సారపాక, ప్రభాతవార్త :**
స్థానిక సారపాక బ్రిలియంట్ విద్యాసంస్థల నందు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరింమకొని ఉపాధ్యాయ దినోత్సవంను విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి బ్రిలియంట్ విద్యా సంస్థల ఛైర్మన్ డా. బి ఎన్ ఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బిఎన్ఆర్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని నిజానికి ఉపాధ్యాయుదినోత్సవం అనేది ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య ఉన్న గురుశిష్య సంబంధానికి అద్దం పట్టే రోజు కాబట్టి ఈ రోజున ఉపాధ్యాయులను చాలా గొప్పగా సత్కరించి గురుభక్తిని చాటుతారన్నారు. నేటి బాలలే రేపటి పౌరులు ఆ పౌరులను సన్మార్గంలో నడిపించాల్సిన బాధ్యత టీచర్లపై ఎంతగానో ఉంది ఈ నేపథ్యంలోనే ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలిచి విద్యార్థుల ఎదుగుదలకు ఎంతగానో కృషి చేయాలని తెలియజేశారు. చిన్నప్పుడు చెప్పిన విద్యాబుద్ధులే ప్రతి ఒక్కరి జీవితాన్ని సక్రమంగా తీర్చిదిద్ది ఉన్నత స్థాయిలో నిలిచేలా చేస్తుందన్నారు. అందుకు నిదర్శనం తాను ఈ స్థాయిలో నిజలబడాడనికి కారణమయినా తన గురువే అన్నారు కనుక ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ వారిచే మరొకసారి ఉత్తమ ప్రిన్సిపల్గా డా. బిఎన్ఆర్ గురుబ్రహ్మ అవార్డును స్వీకరించి తన గురువుకి అంకితం చేసి తన గురు భక్తి ని చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ డా.బి ఎన్ ఆర్, హెడ్ మిస్సెస్ స్వర్ణకుమారిని శాలువ మెమెంటోతో సత్కరించి అభినందనలు



తెలియజేస్తూ ఇలాంటి అవార్డులను మరెన్నో స్వీకరించి మా అందరికీ స్ఫూర్తిగా నిలవాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులను కూడా శాలువాలతోఘనంగా సన్మానించి గురుభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్సెస్ స్వర్ణకుమారి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీసిద్ధిబుద్ధి విఘ్నేశ్వర కళ్యాణం

## -దుమ్ముగూడెం హెడ్‌లాక్స్ వద్ద కళ్యాణానికి తరలివచ్చిన భక్తజనం





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండల పరిధిలోని దుమ్ముగూడెం గ్రామ సమీపంలో హెడ్‌లాక్స్ వద్ద స్వయంభువుగా వెలసిన శ్రీవిఘ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో శ్రీసిద్ధిబుద్ధి విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. బ్రిటిష్ వారి హయాంలో స్వయంభుగా వెలసిన విఘ్నేశ్వర స్వామి వారి దేవాలయంలో ప్రతి సంవత్సరం వినాయక చవితి సందర్భంగా నవరాత్రుల మహోత్సవం ముగింపు సందర్భంగా విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. గ్రామస్తులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, సిబ్బంది భక్తుల సహకారంతో స్వామి వారి కళ్యాణం, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన చింతలపల్లి రామచంద్రరావు, మాధవి దంపతుల సహకారం అందించిన 51వేల ఆర్థిక సహకారంతో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో శ్రీసిద్ధి, బుద్ధి విఘ్నేశ్వర స్వామి వారి కళ్యాణాన్ని తిలకించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం విఘ్నేశ్వర స్వామి వారిని పల్లకీలో పురవీధుల్లో ఊరేగించి విఘ్నేశ్వర ప్రతిమను సమీప గోదావరిలో నిమజ్జన కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ భద్రాచలం, వరంగల్ ఎస్ఈలు నర్సింహారావు, రాంప్రసాద్, సీఈలు మధుసూదన్‌రావు, తిరుపతిరావు, ప్రసాద్, మధు, ఏఈలు రాజుసుహాస్, అర్చన, తేజ, సంపత్, రిటర్డ్ ఏఈ ఇమామ్, పీటీ ఎండీ మస్తాన్‌వలీ భేగ్, పలువురు దుమ్ముగూడెం గ్రామపెద్దలు, వర్క్‌షాపు గ్రామస్తులు, ఇరిగేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ కార్మికుల ధర్నా

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామం వద్ద ఉన్న మిషన్ భగీరథ పథకంలో పనిచేస్తున్న కార్మికులు శుక్రవారం ధర్నా నిర్వహించారు. గత మూడు నెలలుగా కార్మికులకు వేతనాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, డ్యూటీకి రావడానికి పెట్రోల్ కూడా కొనలేని స్థితిలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని వారు దుయ్యబట్టారు. తమ సమస్యను పరిష్కరించేంత వరకు విధుల్లో చేరబోమని వారు హెచ్చరించారు. ఈ సందర్భంగా డబ్ల్యూటీపీ వద్ద ధర్నా చేశారు. విషయం తెలుసుకున్న మిషన్ భగీరథ అధికారులు ధర్నా చేస్తున్న కార్మికులతో సంప్రదింపులు జరిపారు. అయినప్పటికి తమకు జీతాలు



చెల్లించేంత వరకు విధుల్లో చేరబోమని భీష్మించి కూర్చొన్నారు. ఇట్టి ధర్నాలో పలువురు మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

# ఎంఈవో రమాదేవికు ఘనసన్మానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల విద్యా వనరుల కేంద్రం నందు మండల విద్యాశాఖ అధికారిని రమాదేవిని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల మురళి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని అని అన్నారు. శిశువును లోకానికి పరిచయం చేసిన అమ్మ మొదటి గురువైతే.. గుండెలపై తన్నుతూ ఆటలాడే శిశువుకు నడక నేర్పే నాన్న రెండో గురువు, ఆ తర్వాత ఈ లోకంలో ఎలా నడుచుకోవాలో నేర్పి, విద్యా బుద్ధులు



అందించే ఉపాధ్యాయుడు మూడో గురువు అని అందుకే పెద్దలు మాతృదేవో భవ.. పితృదేవో భవ.. ఆచార్య దేవోభవ అన్నారు. ఈ కార్యక్రమంలో లో ట్రస్ట్ నిర్వాహకులు చోళ ఇన్నారెన్స్ మేనేజర్ బాలరాజు, బి.సాయి కుమార్, బాబాజీ పాల్గొన్నారు.

# బాలయోగికి ఉత్తమ లెక్చరర్ అవార్డు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం తోటమల్ల బాలయోగికి ఉత్తమ లెక్చరర్ పురస్కారాన్ని అందజేసింది. స్థానిక టీఎస్ టూరిజం కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు బాలయోగిని రోటరీ క్లబ్ అధ్యక్షురాలు వరలక్ష్మి ఆధ్వర్యంలో రోటరీ కార్యవర్గం ఘనంగా సన్మానించింది. బాలయోగి ప్రస్తుతం భద్రాచలం గిరిజన గురుకుల కళాశాలలో హిస్టరీ లెక్చరర్ గా పనిచేస్తున్నారు. గతంలో చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10 ఏళ్ల పాటు హిస్టరీ / సివిక్స్ లెక్చరర్ గా, భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 5 ఏళ్ల పాటు హిస్టరీ లెక్చరర్ గా, భద్రాచలం మదర్ థెరిస్సా డిగ్రీ కళాశాలలో ఐదేళ్లపాటు



లెక్చరర్ గా, ప్రిన్సిపాల్ గా పని చేశారు. దాదాపు పాతికేళ్ల పాటు విద్యారంగంలో విశిష్టమైన సేవలు అందించినందుకు గాను తోటమల్ల బాలయోగికి ఈ పురస్కారం లభించింది. తన అపార అనుభవంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు విద్యాలయాల ప్రగతికి కూడా బాలయోగి విశేషమైన సేవలు అందించారు. బాలయోగి ప్రత్యేక అవార్డు పట్ల భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఏ. పద్మావతి గారు, కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు ఈ సందర్భంగా అభినందించారు.




# భద్రాచలాన్ని పచ్చగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రిదే

## -ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



గ్రీన్ భద్రాద్రి ఆధ్వర్యంలో భద్రాచలం ఎం.ఎల్.ఎ క్యాంప్ ఆఫీస్ నందు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఒకప్పుడు చెట్లు నరికివేతకు గురై భద్రాచలం కాంక్రీట్ జంగిల్‌గా మారిపోయిందని, గ్రీన్ భద్రాద్రి గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరం పెద్ద మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ నేడు భద్రాచలాన్ని పచ్చని భద్రాద్రిగా మార్చారనిర్చిన ఘనత గ్రీన్ భద్రాద్రిదేనని, భద్రాచల పట్టణ ప్రజలకు, సీతారాముల దర్శనార్థం విచ్చేయు భక్తులకు చల్లటి మరియు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించిన ఘనత గ్రీన్ భద్రాద్రిదేనని, భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని, భద్రాచలాన్ని మనందరం కలిసి సుందర భద్రాద్రిగా మారుద్దామని, మా యొక్క సహాయ సహకారాలు గ్రీన్ భద్రాద్రికి ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టె లలిత, కో.ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, కోశాధికారి పూసం రవికుమారి, గ్రీన్ భద్రాద్రి ఫాస్ట్ ప్రెసిడెంట్ పల్లింటి దేశప్ప, భోణాల నాగ సూర్యనారాయణ, కామిశెట్టి కృష్ణార్జునరావు, భీమవరపు వెంకట రెడ్డి, ఉప్పాడ రాం ప్రసాద్ రెడ్డి, రామరాజు, రత్నం రమాకాంత్, నవాబ్, బందారు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న నృత్య ప్రదర్శన

**సారపాక, సెప్టెంబర్, ప్రభాత వార్త:**
బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక లోని వేంచేసియున్న శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం నందు పరశురాం పరివార్ హిందూ సంస్థ వారి ఆధ్వర్యంలో శుక్రవారం నటరాజ క్లాసికల్ ఇన్స్టిట్యూట్ వారిచే నృత్య కళా ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది, పరశురాం పరివార్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్ మాట్లాడుతూ ఇంత చిన్న వయసులో రెండు నెలల వ్యవధి లోనే నృత్యం నేర్చుకొని చాలా చక్కగా ప్రదర్శన ఇచ్చారు అని, వారి ప్రతిభ ను కొనియాడారు, పిల్లల గురువు అయినటువంటి చెల్లూరి లక్ష్మీ లిఖిత కొత్తగా ఇన్స్టిట్యూట్ ఏర్పాటు చేసి చాలా తక్కువ టైం లో పిల్లలకు చాలా చక్కగా నేర్పించారు అని, మరుగున పడుతున్న మన కళలను ఇంకా ఇలాంటి వారు బ్రతికిస్తున్నారు అని వారికి పరశురాం పరివార్ హిందూ సంస్థ తరపున కృతజ్ఞతలు తెలియజేశారు, వీరిని శాలువా తో సత్కరించి, అయోధ్య బలరాముని ఫోటో, సంస్థ ప్రశంసాపత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో పరశురాం పరివార్ హిందూ సంస్థ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ముత్తవరపు రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు దేవులపల్లి సాయి కిరణ్ , పరశురాం పరివార్ సభ్యులు నాగబాబు, భవానీ, దేవి, లక్ష్మీ, శ్రావణి, నీరజ, హరిత పాల్గొన్నారు.



# మోడ్రన్ ఇఖ్రాలో ఘనంగా టీచర్స్‌డే

**- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:




అజ్ఞానాన్ని తొలగించి జ్ఞాన దీపంతో సమాజాన్ని సంస్కరించే ఉపాధ్యాయులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ 12వ వార్డు సుభాష్ చంద్రబోస్ నగర్‌లోని మోడ్రన్ ఇఖ్రా స్కూల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... సమాజం లో ఎంత గొప్ప స్థానం లో ఉన్న, వారంతా ఒకప్పుడు ఓనమాలు నేర్చుకున్నది ఉపాధ్యాయుల వద్దనే అని, మీరు నేడు




ఉన్న స్థాయి వారు ఇచ్చిన వరమేనని, కనుక మీరు ఎంత ఉన్నత స్థానంలో ఉన్న, ఉపాధ్యాయులను మాత్రం గౌరవించడం మరువరాదని కోరారు. నేడు విద్య వ్యాపార వస్తువు గా మారిపోయిందని ఉపాధ్యా వృత్తి అంటే గౌరవం లేకుండా పోయింది అని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు తమ భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయులను సదా గౌరవం భావం తో చూస్తూ వారి వద్ద జ్ఞానాన్ని ఆర్జించి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదిగి దేశ సేవ చేయాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల ఔన్నత్యాన్ని కీర్తిస్తూ తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో చేసిన ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలు, నాటికలు అలరించాయి. ఆతరువాత విద్యార్థులు తమ తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన అధ్యాపకురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు నీలా, లక్ష్మీప్రసన్న, నసరత్ సరస్వతీ, సల్మా, విజయలక్ష్మీ, జేఫీషా, ఖాజా, అనితా పాల్గొన్నారు.

# ఆర్.సి.హెచ్.పిని సందర్శించిన డైరెక్టర్ (పీపీ)

రుద్రంపూర్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి ని డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఏరియా జీఎం ఆయనకు మొక్కను అందజేసి స్వాగతం పలికారు. కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.హెచ్.పి ను సందర్శించారు. ఆర్.సి.హెచ్.పి నుండి రైలు సర్వీస్ ద్వారా బొగ్గు రవాణా గురించి ఆర్.సి.హెచ్.పి ఎస్ఈ (ఈ అండ్ ఎం) షైక్ కరీముల్లాను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అతి త్వరలో ప్రారంభించబోయే వీకే కోల్ మైన్, కోల్ డిస్పాచ్ ఏర్పాట్లు, ప్రస్తుత స్థితిని సమీక్షించారు. ఈ సందర్శన సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఉత్పత్తి, డిస్పాచ్ వివరాలను ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు వివరించారు. ఈ కార్యక్రమంలో జీఎంతో పాటు ఆర్.సి.హెచ్.పి ఎస్ఈ (ఈ అండ్ ఎం) షైక్ కరీముల్లా, కొత్తగూడెం ఏరియా కు చెందిన ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలి

**- సెప్టెంబర్ 12 ఛలో ప్రజా భవన్ కు కదిలి రావాలి**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:



సింగరేణి వ్యాప్తంగా పనిచేస్తున్న 36 వేల మంది కాంట్రాక్టు కార్మికుల జీవితాలతో చెలగాట మాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం వెంటనే కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచాలని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 12 న చలో ప్రజా భవన్ కు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల నేతలు పిలుపునిచ్చారు. జేఏసీ నాయకులు కె బ్రహ్మచారి, గుడెల్లి యాకయ్య మాట్లాడుతూ... గురువారం ఉదయం నుండి సాయంత్ర వరకు సింగరేణి ఏరియా, కార్పొరేట్ పని ప్రాంతాలలో కార్మికుల వద్ద విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి కల్లబొల్లి మాటలు చెబుతూ కాంటాక్ట్ కార్మికులకు అన్యాయం చేస్తున్న పద్ధతిని వ్యతిరేకిస్తూ కాంట్రాక్టు కార్మికులకు వెంటనే కనీస వేతనం 26,000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి లాభాల్లో ఉందని ప్రకటించిన సింగరేణి యాజమాన్యం వెంటనే సింగరేణి అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న కాంట్రాక్టు కార్మికులకి ఈ లాభాల బోనస్ లో ప్రతి కార్మికుడికి 20,000 చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న శ్రమ వల్లనే సింగరేణి సంస్థ రక్షించబడుతుందని అభివృద్ధి బాటలో నడుస్తుందని పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఉండమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జేఏసీ నాయకులు భూక్యా రమేష్, భాస్కర్ , విజయ్ గూగులోత్ సక్రాం, బంగి, రాణి, పద్మ, విజయ్ , గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మంటపాలను సందర్శించిన రజాక్

రుద్రంపూర్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:



శుక్రవారం రోజున సింగరేణి కార్మిక ప్రాంతమైన, నాలా ఏరియా, గౌతమ్ పూర్, మిలీనియం కాలనీ, రామవరం 07 నెంబర్ బజార్ రెడ్డి బ్రదర్స్ మరియు, ప్రశాంతి నగర్ లలో ఉన్న గణేష్ మండపాలను ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, నాయకులతో కలిసి గణేష్ మండపాలను సందర్శించడం జరిగింది, ఈ సందర్భంగా రజాక్ మాట్లాడుతూ... ప్రవక్త పుట్టిన రోజు సందర్భంగా ముస్లిం సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ అలాగే అందరూ కులమతాలకు అతీతంగా కలిసి మెలిసి ఉంటూ,ఎవరి మత ఆచారాలను బట్టి వారు పండుగలు నిర్వహించుకోవడం వల్ల ఎవరికీ ఇబ్బంది కలగకుండా సంతోషంగా నిర్వహించుకోవాలి, ప్రతి ఒక్కరూ బాగుండాలని,ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, పూజా కార్యక్రమలలో పాల్గొని, దేవుని ఆశీస్సులు పొందాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాల తో,అష్టఐశ్వర్యాలతో, ప్రశాంత జీవనం కొనసాగించాలని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో,ఆ ఆ ఏరియా భక్తులు ఏరియాలోని బస్తీవాసులు, భక్తులు, నాయకులు, కార్యకర్తలు, మిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# గణేష్ మంటపాల్లో అన్నదాన కార్యక్రమాలు

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పాల్వంచ పట్టణం పరిధిలోని నవభారత్ గాంధీ నగర్‌లో జరిగిన అన్నదానం కార్యక్రమంలో, జగ్గు తండాలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో పాత పాల్వంచలో జరిగిన అన్నదానం కార్యక్రమంలో, పాల్వంచ మండలం పరిధిలోని కేశవాపురంలో జరిగిన అన్నదానం కార్యక్రమాల్లో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ,డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్,పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న,వై వెంకటేశ్వరరావు, పైడిపల్లి మహేష్,మాలోత్ కోటి నాయక్,బానోతు బాలు నాయక్, దేవి, గంధం నరసింహారావు, అల్లం సత్యనారాయణ, గంధం సతీష్, జగ్గుతండా తదితరులు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# విద్యార్థుల అభ్యున్నతికి దివ్యాంగ ఉపాధ్యాయులు కృషి అభినందనీయం

**- టీచర్స్‌డే వేడుకల్లో ఎంఈవో బాలాజీ**

చుంచుపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:



మండల పరిధిలోని బాబు క్యాంపులోని దివ్యాంగ సంఘ కార్యాలయంలో గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగ ఉపాధ్యాయుల సంఘ అధ్యక్షులు మాలోతు జగ్గుదాస్ , ఉపాధ్యక్షులు బానోత్ లక్ష్మ అధ్యక్షతన గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు . ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ బాలాజీ పాల్గొని ఆయన మాట్లాడుతూ... దివ్యాంగ ఉపాధ్యాయులు తమ వైకల్యాన్ని లెక్కచేయకుండా విధి నిర్వహణలో అందరితో సమానంగా విధులు నిర్వహిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తున్నారని ,ఎందరో దివ్యాంగులు తమ వైకల్యాన్ని లెక్కచేయకుండా ఎంతో ఉన్నత స్థానానికి వెళ్లారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన వారికి సూచించారు . అనంతరం దివ్యాంగ ఉపాధ్యాయులను ఆయన శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాబు క్యాంప్ స్కూల్ హెచ్ఎం నీరజ , సీనియర్ ఉపాధ్యాయులు దస్తగిరి , రాజా, టీవీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు సతీష్ గుండుపనేని ,ఉపాధ్యాయులు రంజాన్ మియా , వస్య , రేణుక , ఈదయ్య , రాము , టీవీపీఎస్ నాయకులు నాగేశ్వరరావు , కళా బాబు , ఖాదర్ బాబా , ప్రవీణ్ కుమార్ , కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సర్వేపల్లి జీవితం నేటి తరానికి ఆదర్శం

**- జిల్లా గ్రంథాలయంలో టీచర్స్ డే**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జీవితం నేటి తరానికి ఆదర్శంగా నిలవాలని గ్రంథాలయ చైర్మన్ వీరబాబు అన్నారు. సర్వేపల్లి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలయన మాట్లాడుతూ... అధ్యాపక వృత్తి నుండి మొదలైన ఆయన ప్రస్థానం భారత దేశ ఉప రాష్ట్రపతిగా రాష్ట్రపతిగా ఎదిగే వరకు సాగిందని, భారత దేశ రాజకీయాల్లో ఆయన చెరగని ముద్ర వేసుకున్నారనీ, అలాంటి విద్యా కోవిదుని జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామని తెలిపారు. విషయ పరిజ్ఞానం సమయస్ఫూర్తి, వాక్చాతుర్యం అత్యుత్తమ బోధన పరిణితి గల సర్వేపల్లి జీవితం నేటి తరానికి దిక్సూచి కావాలని, యువత ఆయనను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎందరో విద్యార్థినీ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దుతూ ఉద్యోగాలు సంపాదించడానికి కృషి చేసిన గ్రంథపాలకురాలు జి మనీ మృదుల ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నాగ సీతారాములు, సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.



# ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆంబోతుకి అంత్యక్రియలు





**చంద్రుగొండ ప్రభాతవార్త :**

చంద్రుగొండ మండల కేంద్రంలో 2011 న బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ సందర్భంగా అదే గ్రామానికి చెందిన కుక్కడపు బ్రదర్స్ కుటుంబ సభ్యులు ఆంబోతుని దానంగా ఇవ్వడంతో బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగా ఆంబోతు కి కళ్యాణం నిర్వహించి గ్రామంలో వదిలారు దీంతో గత 15 సంవత్సరాలుగా చంద్రు గుండా తిప్పనపల్లి అయ్యన్నపాలెం రావికంపాడు గ్రామాలలో తిరుగుచు ఉండేది వయసు పైబడడంతో గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో మేత కోసం రావికంపాడు గుర్రాయగూడెం గ్రామాల మధ్య మేత కోసం వెళ్ళిన ఆంబోతు శుక్రవారం శివైక్యం చెందింది దీంతో దానంగా ఇచ్చిన కుక్కడపు బ్రదర్స్ మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆంబోతుని ట్రాక్టర్ పై గ్రామంలోని ఊరేగించడంతో మహిళలు రైతులు అందరూ ట్రాక్టర్ ఏదరూ నీళ్లు పోసి ఆంబోతు పసుపు కుంకుం చల్లి కొబ్బరికాయలు కొట్టి మొక్కుచూ వీడ్కోలు పలికారు కొందరు అన్నదాతలు వి ఉన్న ఆంబోతుని చూసి కన్నీటి పర్యంత మైనరూ అనంతరం చంద్రుగొండ బస్టాండ్ ప్రక్కన ఉన్న ఊర చెరువు వద్ద ఖననం చేసినారు ఈ కార్యక్రమంలోనే చిదల్లా పవన్ బాబు కీసర కిరణ్ రెడ్డి కుక్కడపు నరసింహారావు, రామారావు, రామకృష్ణ, కిరణ్, యలమందల సుధాకర్ గంగారపు సత్యనారాయణ బుంగ శ్రీను అంతటి సత్యనారాయణ పాల్గొన్నారు.

## స్టార్ చిల్డ్రన్ స్కూల్ లో స్ఫూర్తిదాయక టీచర్స్ డే వేడుకలు

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**




డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక మార్కెట్ ఏరియాలో స్టార్ చిల్డ్రన్ హైస్కూల్ లో గురువుల పాదపద్మాలకు వందనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ జి భాస్కర్ రావు, ప్రిన్సిపాల్ జి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... గురువు అనే పదం చాలా పవిత్రమైనదని, గురువుని గౌరవిస్తే మన భవిష్యత్తును మనం గౌరవించు కున్నట్లేనని అన్నారు. గురువు కేవలం పాఠాలు బోధించే భోదకుడు మాత్రమే కాదని ఒక నాయకుడు, ప్రేరకుడు, విద్యార్థి జీవితాన్ని తీర్చిదిద్దే ఒక శిల్పి అని అన్నారు. రాధాకృష్ణన్ గురువులు గౌరవాన్ని సమాజంలో నిలబెట్టిన ఒక మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్వయం పాలనలో భాగంగా పాఠాలను బోధించి తమ అనుభూతులను పంచుకున్నారు. అనంతరం తమ గురువులను ఘనంగా సన్మానించి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహమ్మద్ ప్రవక్త మార్గం అనుసరణీయం

**- మైనారిటీ యూత్ అధ్యక్షుడు మాజిద్ ఖురేషీ**

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**



మహ్మద్ ప్రవక్త మార్గం యావత్ ప్రపంచానికి అనుసరణీయమని మైనారిటీ యూత్ అధ్య క్షులు ఎండీ మాజిద్ ఖురేషీ అన్నారు. మహమ్మద్ ప్రవక్త 1500వ జన్మదినాన్ని పురస్కరించుకొని మీలాదున్నబీ సందర్భంగా శుక్రవారం స్టానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు అందజేసారు. అనంతరం మాజిద్ ఖురేషి మాట్లాడుతూ.... మహమ్మద్ ప్రవక్త జీవితం మానవ హక్కులు సమానత్వపు న్యాయ విప్లవం, నేటి సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కార మార్గమని, ఆయన చూపిన మానవతా విలువలు బోధనలలోనే ఉన్నదని, వాటిని అనుసరిస్తే సమానత్వం, శాంతి, సోదరభావం కలిగిన సమాజాన్ని నిర్మించుకోగలుగుతామని అన్నారు. మహమ్మద్ ప్రవక్త చేసిన బోధనలు మానవాళి మొత్తానికి వర్తిస్తాయనీ, ఆయన సందేశం జాతి, మతం, వర్గం సరి హద్దులను దాటి విశ్వవ్యాప్త మానవ విలువలగా నిలిచిందని , అందుకే ఆయనను ముస్లింలు మాత్రమే కాకుండా ప్రపంచంలోని అసంఖ్యాక మంది మానవతా వాదులు కూడా గౌరవిస్తారని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైద్యులు దొర, మైనారిటీ నాయకులు గౌస్ పాషా, అబ్జల్, వలీ, షరీఫ్, జానీ, తదితరులు పాల్గొన్నారు.

## జామామసీద్ ఆధ్వర్యంలో శాంతిర్యాలీ

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**



మహా ప్రవక్త ముహమ్మద్ (సల్లెల్లహు అలైహి వ సల్లం) జన్మదిన సందర్భంగా "పాల్వంచ మర్కజీ జామా మస్జిద్ కమిటీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో ముస్లింలు చుట్టుప్రక్కల పట్టణాలు కొత్తగూడెం, రామవరం, మంచుపల్లి, మణుగూరు, భద్రాచలం, అశ్వాపురం, బూర్గంపహాడ్ తదితర ప్రాంతాల నుంచి వందలాది మంది ముస్లిం సోదరులు పాల్గొని విజయవంతం చేశారు, ర్యాలీ అనంతరం జామ మస్జిద్ అధ్యక్ష కార్యదర్శులు ఫయాజుల్ హస్సన్, ఇబ్రహీం ఖురైషిలు మాట్లాడుతూ... మహా ప్రవక్త సల్లెల్లాహు అలైహి వ సల్లం గొప్పతనాన్ని ప్రస్థావిస్తూ "తల్లి పాదాలచెంత స్వర్గముందని, మానవసేవే మాధవసేవగా దారి చూపారని వివరించారు, ఈ ర్యాలీ లో సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ర్యాలీలో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మతగురువులు, మస్జిద్ కమిటీ సభ్యులు మీరా గారు, ఖాజా అహ్మద్, జైనుల్ ఆబిదీన్, అక్బర్, మస్తాన్ ఖురైషి, రహీం, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీపీ భూక్య సోనా

**లక్ష్మిదేవిపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**



మండలంలోని రేగళ్ల పెద్ద తండా గ్రామంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిమజ్జన శోభాయాత్ర కొనసాగింది. శోభాయాత్రలో మాజీ ఎంపీపీ భూక్య సోనా అందరికి శోభాయాత్ర శుభాకాంక్షలు తెలియజేస్తూ దేవుని కృపా కటాక్షాలు అందరిపై ఉండాలని మండల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఈ శోభాయాత్ర సుఖ సంతోషంగా సాగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ మెంబర్స్, గ్రామస్తులు యువకులు, తదితరులు పాల్గొన్నారు.




## ఉత్తమ ఉపాధ్యాయురాలుగా బి.ప్రవీణకు సత్కారం

**- కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు**

**చంద్రుగొండ ప్రభాతవార్త :**






భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. కొత్తగూడెం లోని జిల్లా కలెక్టరేట్‌లో ఉత్తమ ఉపాధ్యాయులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సత్కరించారు. ఉపాధ్యాయులు దేశ భవిష్యత్ కు మార్గ నిర్దేశకులు అని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా లో 22 సంవత్సరాలుగా ఉపాధ్యాయ వృత్తి లో వివిధ పాఠశాలల్లో చదువుతో పాటు సాంస్కృతిక, క్రీడలు, సంప్రదాయాల్లో విద్యార్థులను తీర్చిదిద్దుతూ పాఠశాల నిర్వహణ లో ప్రశంసలు అందుకున్న ప్రస్తుత చంద్రుగొండ మండలం గుర్రాయి గూడెం ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బి ప్రవీణ కు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా అవార్డ్ దక్కటం పట్ల ఉపాధ్యాయ సంఘాలు, విద్యార్థుల తల్లి, తండ్రులు, అధికారులు అభినందనలు తెలిపారు. చంద్రుగొండ మండలానికి అవార్డ్ దక్కటం పట్ల ప్రవీణ ను అశ్వారావు పేట ఎం ఎల్ ఏ జారే ఆదినారాయణ, డి ఈ వో నాగలక్ష్మి, చంద్రుగొండ ఎం ఈ వో సత్యనారాయణలు ప్రశంసించారు. బెస్ట్ టీచర్ అవార్డ్ బాధ్యత గా భావించి ప్రభుత్వ పాఠశాల పై విద్యార్థుల్లో మరింత నమ్మకం కలిగించి, ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తానని బి ప్రవీణ పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలో మరో ముగ్గురు ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డు అందుకున్నారు చంద్రుగొండ అంబేద్కర్ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.వెంకటేశ్వర్లు తుంగారం పాఠశాల ఉపాధ్యాయులు ఏ.రమేష్ అదేవిధంగా టేకుల బంజర పాఠశాల ఉపాధ్యాయురాలు టి జయమ్మ కు ఉత్తమ అవార్డు కలెక్టర్ చేతులమీదుగా అందజేశారు.

## అంగన్వాడీ టీచర్ల విద్యసేవలు అమూల్యమైనవి

**- ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్**

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 05(ప్రభాతవార్త):**

గురువుల దినోత్సవం రోజున అన్నపురెడ్డిపల్లి సెక్టార్‌లో అంగన్వాడీ టిచర్లు, హెల్పర్లు అసోసియేషన్ తరపున సన్మాన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఏఐటియుసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి నారాటి ప్రసాద్. అంగన్వాడీ టీచర్లు డి రమాదేవి, ఏ విజయ, పర్సా కుమారి. అంగన్వాడీ హెల్పర్లు చిట్టెమ్మ, రాజమ్మ లను శాలువాలతో సత్కరించారు. టీచర్స్ డే సందర్భంగా నరాటి ప్రసాద్ మాట్లాడుతూ... ప్రతి బిడ్డ ఓనమాలు దిద్దేది. అంగన్వాడీ కేంద్రంలోనే అన్నారు. బాల్యంలో తొలి గురువులుగా అంగన్వాడీ ఆటపాటలతో అందించి అందించే విద్యసేవలు అమూల్యమైనవని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి యూనియన్ అన్నపురెడ్డిపల్లి నాయకురాళ్ళు భూక్య భారతి, శివలక్ష్మి, పుష్ప, నర్సమ్మ, అరుణ కుమారి, కృష్ణవేణి, కుమారి, సుధ తదితరులు పాల్గొన్నారు.



# దేశంలో ప్రఖ్యాతిగాంచిన విద్య వేత్త సర్వేపల్లి...

**- సర్వేపల్లి బాటలోని విద్యార్థులు పయనించాలి...**

**- సర్వేపల్లిజయంతి వేడుకల్లో దివాకర్ రెడ్డి**




**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 5:**

దేశంలోనే మహా తత్వవేత్త విద్యావేత్తగా సర్వేపల్లి ప్రఖ్యాతిగాంచారని శ్రీ గ్లోబల్ హై స్కూల్ ఫౌండర్ కరెస్పాండెంట్ ఇనుకుల దివాకర్ రెడ్డి పేర్కొన్నారు మండల పరిధిలోని నాగులవంచ శ్రీ గ్లోబల్ హై స్కూల్ విద్యాలయంలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5 న ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటామని ,అదే క్రమం లో భారతదేశపు మహా తత్వవేత్త ,విద్యావేత్త, రాష్ట్రపతిగా సేవలందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి జరుపుకోవటం ఎంతో సంతోషదాయకమన్నారు అప్పట్లో సర్వేపల్లి శిష్యులు మీ పుట్టినరోజును జయంతిగా జరుపుకుందామని అడిగినప్పుడు ఆయన " ..నా పుట్టినరోజును గురువుల దినోత్సవం గా జరుపుకుంటే నాకు మరింత ఆనందంగా ఉంటుంది అని అన్నరని".అప్పటి నుండి ఉపాధ్యాయ దినోత్సవం గా దేశమంతా జరుపుకోవడం జరుగుతుందని, ఆయన గుర్తు చేశారు గురువులు విద్యనే కాకుండా విలువలు, క్రమశిక్షణ ,నైతికత నేర్పిస్తారని వారు తెలిపారు కేవలం తల్లిదండ్రులు మనకు జీవాన్ని ఇస్తారని ,గురువులు ఆ జీవితాన్ని సార్థకం చేయడానికి మార్గం చూపిస్తారని, గురువులు విద్యార్థులకు తల్లిదండ్రులతో సమానమన్నారు అదేవిధంగా పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులకు మార్గ నిర్దేశం చేస్తూ ఉన్నత స్థానాలకు ఎదిగేలా లక్ష్యాలు ఎంచుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజ్మెంట్ వాహినిరెడ్డి, సుధాకర్ రెడ్డి, తిరుపతిరెడ్డి ,పాఠశాల ప్రిన్సిపల్ తన్నీరు రామారావు, వైస్ ప్రిన్సిపల్ చాపలమడుగు తిరుపతిరావు , ఉపాధ్యాయులు కోటేశ్వరావు, మురళీకృష్ణ, వెంకట్రావు, లక్ష్మణ్, పవన్ కుమార్, కృష్ణ, సలీం, త్రివేణి, ఉమా, సాహితీ, సుష్మ, బేబీ, శ్రీలక్ష్మి, ప్రవళిక, శిరీష, అభిలా, ఝాన్సీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# 12 కేజీల గణేష్ లడ్డూను స్వాధీనం చేసుకున్న అలవాల



**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 5:**

మండల పరిధిలోని పందిలపల్లి గ్రామంలో శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ పాత బొడ్రాయి సెంటర్ లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద స్వామివారి చేతిలో ఉన్న 12 కేజీల లడ్డును పందిలపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు సమాజ సేవకుడు అలవాల జనార్ధన్ సొంతం చేసుకున్నారు శుక్రవారం గణేష్ ఉత్సవ కమిటీ వారు ఏర్పాటు చేసిన వేలంపాటలో 12 కేజీల లడ్డును 15 వేల రూపాయలకు వేలం పాట పాడి ఆయన దక్కించుకున్నారు అనంతరం పెద్ద ఎత్తున మహిళలతో కోలాటాలు డాన్సులతో ఆహ్లాదకరమైన వాతావరణములో గణేష్ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం



**చింతకాని ప్రభాతవార్త సెప్టెంబర్ 5 :**

ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చింతకాని మండలం నాగులవంచ హైస్కూల్ నందు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించరు నేరడ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు రాయల శ్రీనివాసరావు ప్రైమరీ స్కూలు ఉపాధ్యాయులు కేతేపల్లి లక్ష్మీనరసింహారావు పందిళ్ళపల్లి హైస్కూల్ ఉపాధ్యాయులు తీర్థాల మహేష్ , నామవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు రాయపూడి నాగమణి, గోవిందపురం ఉపాధ్యాయులు ఇమ్మడిశెట్టి నారాయణరావు లను సన్మానించుకోవడం జరిగిందనీ వారు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు జిల్లా కౌన్సిల్ సభ్యులు ఎనిశెట్టి రాజేశ్వరరావు వెచ్చా మంగపతి రావు గౌరవ సలహాదారులు ఎనిశెట్టి వెంకటరాజ కృష్ణారావు వేములపల్లి సూర్యనారాయణ మండల ప్రధాన కార్యదర్శి చల్లా కృష్ణారావు కోశాధికారి కొండా దుర్గా శంకర్ మండల సంఘ సభ్యులు మైలవరపు రామలింగేశ్వరరావు గుర్రం శ్రీనివాసరావు ఆత్మకూరు నాగేశ్వరరావు దేవిశెట్టి వినోబా తేలుకుంట్ల శంకర్రావు కొత్త మాస్ నరేష్ పల్లపూతు వెంకటేశ్వరరావు తేలుకుంట్ల జనార్ధన్ మురళి మిట్టపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# శభాష్ రూప్ల నాయక్

**- కృషితో నాస్తి దుర్భిక్షం**

**- ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్న రుప్ల నాయక్**

**- ఐటీడీఏ పీవో చేతుల మీదుగా అందుకున్న అరుదైన గౌరవం**



**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**

ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన చేసేందుకు అకుంఠిత దీక్షతో స్వార్థం ఎరుగని ఎన్నో సేవలను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేసిన గిరిజనుడుకి ఉత్తమ ఉపాధ్యాయుడిగా అరుదైన గౌరవం దక్కింది. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాచలం ఐటిడిఏ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో లక్ష్మీదేవి పల్లి మండలం రేగళ్ల పెద్ద తండా కు చెందిన గుగ్లోత్ రూప్లకు ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు దక్కింది. తాను ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెస్తూ వ్యక్తిగత స్వార్థాన్ని వీడి నిరుపేద విద్యార్థుల కోసం తన అనుకున్న సాయాన్ని అందజేస్తూ అందరూ చదవాలి అందరూ ఎదగాలి అనే నినాదంతో పనిచేస్తున్న రూప్లకు ఐటిడిఏ పిఓ రాహుల్ చేత ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకోవడం పట్ల తన సహచర ఉపాధ్యాయులు కుటుంబీకులు రేగళ్ల తండావాసులు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. సమాజసేవలో మరిన్ని అవార్డులు తీసుకొని అంచెలంచెలుగా ఎదిగి విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ మనేమ్మ, ఏటీడీవోలు అశోక్,చంద్ర మోహన్, ఏ సి ఎం ఓ రమేష్, పిఓ ప్రమీల బాయి తదితరులు పాల్గొన్నారు.

# రూ36 వేలకు లడ్డును దక్కించుకున్న శేషుబాబు...



**సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :**

సత్తుపల్లి మున్సిపాలిటీలోనిఅయ్యగారి పేట గుడిపాడు రోడ్ లో కొలువై ఉన్న కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గత తొమ్మిది రోజులు పాటు పూజలు అందుకొని విఘ్నేశ్వర స్వామి చేతిలో ఉన్నటువంటి లడ్డు గురువారం రాత్రి జరిగిన వేలంపాట ద్వారా వడ్లపూడి శేషు బాబు రూ 36,000 కి దక్కించుకున్నారు. ఈ వేలం పాటలోభక్తులు చల్లగుండ్ల కృష్ణయ్య బిల్డర్ మాధవ్ కొల్లి నాగేశ్వరావు, వల్లభనేని ప్రవీను, కొల్లి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.




# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ఫోటోకు పాలాభిషేకం

**బోనకల్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు తాళ్లూరి మోనిక ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సామాన్య మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని జీఎస్టీ స్లాబ్స్ ను తగ్గించినందుకు గాను హర్షం వ్యక్తం చేస్తూ నరేంద్ర మోడీ ఫోటోకు పాలాభిషేకం శుక్రవారం చేశారు. దీనివలన దేశవ్యాప్తంగా అనేకమంది పేద మధ్య తరగతి వర్గాలకు లబ్ధి చేకూరాలని ఉంది ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తాళ్లూరు సురేష్.మందపల్లి పాపారావు.ఏనుగు సుమన్ బాబు.మరీదు పరశురాం.దంతయి న సురేష్.దొంతిపోయిన వెంకటరావు. బెజవాడ నాగరాజు.మామిళ్ళ కోటేశ్వరరావు. బోయినపల్లి గోపాల్. బంధం నాగేశ్వరరావు.తదితరులు పాల్గొన్నారు.

# ధార్మిక సభ పోస్టర్ ఆవిష్కరణతో గ్రామాల్లో సందడి

**ముదిగొండ ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :**



ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు షేక్ మోలానా ముజాహిద్, ఉపాధ్యక్షుడు షేక్ హుస్సేన్ సాహెబ్ (కాంట్రాక్టర్) ఆదేశాల మేరకు ఈనెల 20న సాయంత్రం 5 గంటలకు ఖమ్మం శ్రీ భక్తరామదాసు కళాక్షేత్రంలో జరగబోయే ధార్మిక సభకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ ముదిగొండ మండలంలోని గంధసిరి, బాణాపురం, అయ్యగారిపల్లి, వనం, వారికిష్టపురం గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మసీదు కమిటీ సభ్యులు, మోజన్, ఇమామ్‌లతో పాటు స్థానిక ముస్లిం సోదరులకు సభ వివరాలు తెలియజేస్తూ పాంప్లెట్లు, పోస్టర్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం ముదిగొండ మండలం వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ అబ్దుల్ రెహ్మాన్, జనరల్ సెక్రటరీ షేక్ తాజుద్దీన్ బాబా, కమిటీ సభ్యులు షేక్ హస్సాన్, షరీఫ్, ఖాజా మియా తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పిఏగా బోనకల్లు ఎంపీఓ శాస్త్రి



**బోనకల్, ప్రభాతవార్త:** రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్సనల్ అసిస్టెంట్ పి.ఏ.గా బోనకల్లు మండల పంచాయతీరాజ్ అధికారి ఎం.పీ.ఓ. వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి నియమితులయ్యారు. గత నాలుగు సంవత్సరాలుగా ఎంపీఒగా విధులు నిర్వహించి పలువురు మనన్ని పొందారు. గురువారం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో విధులు లో చేరారు. మండల పరిషత్ అధికారి రవత్ రమాదేవికి ఎంపీఒగా అదనపు బాధ్యతలను జిల్లా అధికారులు అప్పగించారు.

# తైక్వాండో క్రీడ ఆరోగ్యానికి ఎంతో దోహదపడుతుంది...

**- పిల్లలు చదువుతో పాటు తైక్వాండో తప్పకుండా నేర్చుకోవాలి**

**- ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, సీఐ నరేష్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:



విద్యార్థులు చదువుతో పాటు తైక్వాండో కూడా తప్పకుండా నేర్చుకోవాలని, ఆత్మరక్షణ కోసం, ఆరోగ్యానికి తైక్వాండో క్రీడ ఎంతో దోహదపడుతుందని ఎస్‌బీ ఇన్‌స్పెక్టరన శ్రీనివాసరావు, సీఐ నరేష్‌లు అన్నారు. ఇంటర్నేషనల్ తైక్వాండో డే సందర్భంగా కొత్తగూడెం లో గల సిఈఆర్ క్లబ్ నందు భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ వారు



తైక్వాండో డే వేడుకలు ఎంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ బి ఇన్స్పెక్టర్ చెన్నూరి శ్రీనివాసరావు , ఇన్స్పెక్టర్ నరేష్ లు పాల్గొని వేడుకలను ప్రారంభించి మాట్లాడుతూ... ఒలంపిక్ క్రీడా అయినా తైక్వాండో క్రీడ ఆరోగ్యానికి ఆత్మ రక్షణకు ఎంతో దోహదపడుతుందని పిల్లలంతా చదువుతోపాటు తైక్వాండో క్రీడను కూడా తప్పకుండా నేర్చుకోవాలని తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం తైక్వాండో అసోసియేషన్ ప్రెసిడెంట్ యమ్డి మక్బుల్ హుస్సేన్ వైస్ ప్రెసిడెంట్ యమ్డి సమియుద్దీన్ జనరల్ సెక్రటరీ ఎల్ రమేష్ కుమార్ ట్రెజరర్ ఎస్ కే యాకుబ్ పాషా ఆర్గనైజర్ సెక్రెటరీ రవి కిరణ్ మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నిదానాలకన్నా అన్నదానం మిన్న...

**- 12వ వార్డులో అన్నదానం చేసిన ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:





అన్ని దానాలకన్నా అన్నదానం మిన్న అని, ఉత్సవాల పేరిట నిరుపేదలకు, భక్తులకు అన్నదానం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కార్పోరేషన్ పరిధిలోని రామవరం 14వ డివిజన్ ఎస్‌సీబీ నగర్‌లోని గణేష్ మంటపంలో కూరపాటి సుధాకర్, మాజీ కౌన్సిలర్ కూరపాటి విజయలక్ష్మీల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మంటపం వద్ద శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని భక్తులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సీబీ నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, 14వ డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**- 57 మంది ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**- విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధికై ఉపాధ్యాయులు పాటుపడాలి**

**- కలెక్టర్ జితేష్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:



తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాధికారి బి. నాగలక్ష్మీ అధ్యక్షతన జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు పాల్గొని ప్రసంగించారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులు గా నేర్చుకుంటూనే తరగతి గది లో విద్యార్థుల సర్వతోముఖావృద్ధి కై పాటుపడాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ప్రతీ విషయాన్నీ తాము ముందుగా చదువుకొని విషయం పై పట్టు పెంచుకోవాలన్నారు విద్యార్థులు హోంవర్క్ చేసేలా చూడాలన్నారు. విశిష్ట అతిధి అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ మాట్లాడుతూ... తాను ఉపాధ్యాయుడుగా వృత్తిని చేసిన రోజులను స్మరించుకుంటూ, ఉపాధ్యాయుల బోధనా విధానాలను బట్టే విద్యార్థులు వారి జీవితాల్లో చిరస్థాయి గా గురువులను గుర్తుంచుకుంటారని అన్నారు తాను విద్యార్థిగా, ఉపాధ్యాయుడుగా ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్నని పనిచేసానని, రాష్ట్ర, దేశ స్థాయి లో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకున్నా అని అన్నారు. శాసన సభ్యులుగా ఎదగటానికి నాకు పేగుబంధం వున్న ఉపాధ్యాయులు ఎంతో సహకరించారని అన్నారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయులు అందరు తన దృష్టిలో ఉత్తమ ఉపాధ్యాయులే అన్నారుజిల్లా గ్రంధాలయ సంస్థ చెర్మన్ పసుపులేటి వీరబాబు మాట్లాడుతూ... రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విద్య పై మంచి విజన్ వున్నదని, విద్యాశాఖాను తన దగ్గరే ఉంచుకొని ప్రత్యేక సంస్కరణలు తెస్తున్నారు అని అన్నారు జిల్లా విద్యాశాఖాదికారిణి నాగలక్ష్మీ మాట్లాడుతూ... ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయ దినోత్సవం కార్యక్రమం లు చేయటానికి మండలం స్థాయిలో 5000 రూపాయలు, జిల్లా స్థాయిలో 15000 రూపాయలు ప్రత్యేక నిధులు మంజూరు చేసారని, జిల్లా వ్యాప్తంగా 57 మంది ఉత్తమ ఉపాధ్యాయుల ను గుర్తించి వారికి శాలువా, ప్రశాంస పత్రము, జ్ఞాపిక లను అందచేస్తున్నట్లు తెలిపారు ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ మాట్లాడుతూ... ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని అన్నారు. నాకు గురువు ఈ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అని కొనియాడారు. నేను ప్రస్తుతం ట్రైనింగ్ లో ఉన్నానని ఒక గురువు దగ్గర విద్య నేర్చుకుంటున్నానని ఇప్పటికే ఈ కలెక్టర్ గారి దగ్గర చాలా విషయాలు నేర్చుకున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమం తో పాటుగా జిల్లా కలెక్టర్ గారు నిర్దేశించిన విత్తనాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన 20 మండలాల లోని ప్రథమ స్థానంలో నిలిచిన 20 పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఈ సందర్భంగా సత్కరించడం జరిగినది. కార్యక్రమం ప్రారంబానికి ముందు పలు పాఠశాలల విద్యార్థులు చేసిన స్వాగత నృత్యాలు అద్భుతంగా అలరించాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ కో ఆర్డినేటర్ లు నాగరాజ శేఖర్, సైదులు, సతీష్, అన్నమణి, పరీక్షల విభాగం అధికారి మాధవరావు, డి సి ఇ బి సెక్రెటరీ నీరజ, కొత్తగూడెం ఎంఈవో మధురవాణి, ప్రధానోపాధ్యాయులు పద్మలత, రమాదేవి, కార్యక్రమ నిర్వహణ బాధ్యులు జంకిలాల్, బాలాజీ, నరేష్, ప్రేమ్. ప్రెస్ ఇంచార్జ్ షేక్ దస్తగిరి,. పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మద్యం విక్రయాలు నిలిపివేయాలి

**-నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు**

**-సీఐలు నాగరాజు, రహిమున్నీసాభేగం**

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:





గణేష్ విగ్రహాల శోభయాత్ర,నిమజ్జన కార్య క్రమంను ప్రశాంత వాతావరణంలో నిర్వ హించాలని భద్రాచలం పట్టణ సీఐ నాగరాజు, పట్టణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సీఐ రహిమున్నీసాభేగం కోరారు. పట్టణ వ్యాప్తంగా నేడు మద్యం విక్రయాలను నిలిపివేయాలని, శనివారం ఉదయం 6 గంటల నుండి ఆదివారం ఉదయం 6 గంటల వరకు వైన్ షాపులు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతి యుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# చిన్నారికి ప్రాణ బిక్ష పెట్టరూ..

**- అనారోగ్య సమస్యతో కొట్టుమిట్టాడుతున్న చిన్నారి గన్వి**

**- కదాతల సహాయం కోరుతున్న తల్లిదండ్రులు**

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :



అశ్వాపురం మండల కేంద్రంలోని బుడుగు బజార్ కు చెందిన ప్రైవేటు కార్యాలయంలో చిన్న ఉద్యోగం చేస్తున్న కేసోజు కృష్ణమాచారి, రేవతి దంపతులకు మొదటి సంతానంగా చిన్నారి గన్విక పుట్టింది. ఆడపిల్ల పుట్టడంతో ఇంటికి మహాలక్ష్మి వచ్చిందని ఎంతో సంతోషంగా ఉన్న వారికి విధి వక్రీకరించటంతో అనుకోని సంఘటన ఎదురయ్యింది. నాలుగు నెలల వయసుగల గన్విక సోమవారం రోజున తీవ్ర అనారోగ్యంగా ఉండటం వలన భద్రాచలం ప్రైవేట్ హాస్పిటలకు చికిత్స నిమిత్తం తీసుకెళ్లారు అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు పాపకు బిట్స్ వచ్చాయని మీరు తెలుసుకోలేకపోయారని, హాస్పిటల్ కు లేటుగా రావడంరావడం చికిత్స తక్షణమే అందింకపోవడం వలన శ్వాస తీసుకోలేక పోవటం కారణంగా కిడ్నీ లివర్ మరియు ఊపిరితిత్తులు ఇన్ఫెక్షన్ సోకాయి అన్నారు సోమవారం నుండి బుధవారం వరకు రెండు రోజులు వైద్యం చేసిన గాని పాప పరిస్థితి మెరుగుపడకపోవడంతో వెంటనే వారిని పాపకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాదులోని హాస్పిటల్స్ కు సిఫారసు చేశారు. వెంటిలేటర్ సహాయంతో వెళ్లవలసిన పరిస్థితి కారణంగా హైదరాబాద్ వరకు ప్రయాణం కష్టమని భావించిన తల్లిదండ్రులు దగ్గరగా ఉంటుందని విజయవాడలోని ప్రైవేట్ హాస్పిటల్ రెయిన్బో కి తీసుకెళ్లారు ప్రస్తుతం ఆ బాబు పరిస్థితి చాలా విషమంగా ఉంది వెంటిలేటర్ మీద చికిత్స అందిస్తున్నారు. ఈ చికిత్స కు సుమారు 12 లక్షల రూపాయల వరకు ఖర్చవుతుందని ఆసుపత్రి నిర్వాహకులు తల్లిదండ్రులకు చెప్పటంతో వారికి ఏమి చేయాలో దిక్కుతోచలేదు. ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న కృష్ణమాచారి అంత ఖర్చు పెట్టలేక దాతల సహాయాన్ని కోరారు. దాతలు ఎవరైనా ఉంటే చిన్నారి గన్విక కు ఆర్థిక సహాయం అందించి తన కూతురికి ప్రాణబిక్ష పెట్టండని సోషల్ మీడియా ద్వారా మిత్రుల ద్వారా వేడుకుంటున్నాడు. దాతలు 7032411466 కి ఫోన్ పే చేయగలరని దాతలను కోరారు.

# నిమజ్జన ఘాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్

**ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త:**

గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించడంలో భాగంగా ఖమ్మం నగరంలోని కాల్వవొడ్డు, ప్రకాశ్ నగర్ మున్నేరు, ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా వైపు మున్నేరు వద్ద జరిగే నిమజ్జనం ఘాట్ లలో జరుగుతున్న ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా ఆర్డర్ ప్రసాద్ రావు సందర్శించి, వినాయక విగ్రహా వాహనాల రాకపోకల మార్గలను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు.





# 16 డివిజన్ దంసలాపురంలో మహా అన్నదానం

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

16వ డివిజన్ దంసలాపురం పరిధి అగ్రహారం లో బండారు లక్ష్మయ్య ఇంటి ప్రక్కన బాల వినాయక విగ్రహం దగ్గర మహా అన్నదాన కార్యక్రమం డివిజన్ కాంగ్రేస్ నాయకులు బొమ్మిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో జరిగింది... ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రేస్ నాయకులు మందడపు బ్రహ్మారెడ్డి ,నల్ల శ్రీనివాసరావు,నల్లగట్ల శ్రీనివాసరావు,చెరుకూరి కోటేశ్వరరావు ,కేవీఎన్ గౌడ్,నందగిరి శ్రీనన్న,బొమ్మిశెట్టి నాగేశ్వరావు,నల్ల నాగేశ్వరావు,వీర గౌడ్,అండెం సతీష్, కమిటీ సభ్యులు...బొమ్మిశెట్టి కృష్ణమోహన్,నూకల గణపతి,సత్యాల భరత్నాయుడు,వట్టివేళ్ల రెడ్డి, సత్యాల శివ, బొమ్మిశెట్టి మురళి,పొన్నం భరత్, ఇస్మాయిల్, తోట శివ మద్యానపు కోటి,మరియు యూత్ కమిటీ. 23 వ డివిజన్ కాంగ్రేస్ నాయకులు జీవీవీఎల్ నరసింహారావు , తిరుమలశెట్టి జయప్రకాశ్ మరియు డివిజన్ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

# న్యూ విజన్‌లో రక్తదాన శిబిరం

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**

ఎప్పుడూ పాఠాలు పిల్లలతో గడిపే ఉపాధ్యాయులు తమ బాధ్యతగా రక్తదానం చేశారు. నగరంలోని న్యూ విజన్ పాఠశాల అధ్యాపక బృందం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్. కార్తీక్ ఉపాధ్యాయ బృందం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తాన్ని అందించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎండి.అబాద్ అలీ తెలిపారు. రక్తం అందక ఎంతోమంది ప్రాణాలని కోల్పోతున్నారు. ముఖ్యంగా తల సేమియా బాధితులకు రక్తం ఎంతో అవసరం. ఈ నేపథ్యంలో విధుర బ్లడ్ బ్యాంక్, ఖమ్మం వారి సౌజన్యంతో యువ భారత్ శక్తి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్ , పాఠశాల హైస్కూల్ విభాగం ఉపాధ్యాయులు సిద్ధార్థ, జానీ పాష,శివాజీ ,ప్రవీణ్,ఫరీద్ విజయ్, రాజారావు లింగుస్వామి, అధ్యాపకేతర బృందం రక్తాన్ని ఇచ్చారు. ఉత్సాహంతో ముందుకు వచ్చిన అధ్యాపకులను విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సిహెచ్ జికె ప్రసాద్, అకాడమిక్ డైరెక్టర్ సిహెచ్.కార్తీక్ ప్రిన్సిపాల్ ఎండి అబాద్ అలీ అభినందించారు.



# ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్‌లో టీచర్స్ డే సందడి

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

ప్రియదర్శిని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ఉమెన్, ఖమ్మం లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని మహోత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ గురువులే సమాజానికి మార్గదర్శకులని , వారు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే శిల్పులని, ఒక ఉపాధ్యాయుడు ఇచ్చే ప్రేరణ జీవితాంతం నిలిచిపోతుందని, కేవలం పాఠాలు చెప్పడం మాత్రమే కాకుండా, విలువలు, క్రమశిక్షణ, జీవన నైపుణ్యాలను బోధించడం ద్వారా గురువులు ప్రతి విద్యార్థిని సమగ్రంగా అభివృద్ధి చేస్తారని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్ మాట్లాడుతూ, గురువు ఒక దీపస్తంభం వంటివారు, వారు చూపిన వెలుగులోనే విద్యార్థులు తమ భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. కళాశాల అకాడమిక్ డైరెక్టర్ మాట్లాడుతూ, గురువులు విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసే శిల్పాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల స్వీయ పాలన కార్యక్రమాన్ని కళాశాలలో ఘనంగా నిర్వహించారు.





# స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో గురుపూజోత్సవం

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

స్థానిక శ్రీనగర్ రెజొనెన్స్ స్కూల్ లో టీచర్స్ డేని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆదికాలం నుండి ఆధునిక కాలం వరకు ఉపాధ్యాయుని పట్ల గౌరవం పెరుగుతూనే ఉందని, కావున గురుతర బాధ్యతగా ప్రతి ఉపాధ్యాయుడు తమ బాధ్యతను నిస్వార్థంగా నిర్వర్తించాలని అన్నారు. ప్రతి విద్యార్థి తమ జీవితానికి మార్గదర్శక్కుడైన తమ గురువును మరువరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొండా కృష్ణవేణి, ప్రిన్సిపాల్ పి.వి.ఆర్.మురళీమోహన్, ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.




# న్యూ విజన్‌లో అట్టహాసంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:**

భారత ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని న్యూ విజన్ పాఠశాలలో అట్ట హాసంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఎండి.అబాద్ అలీ తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థి బి.ధర్మేష్ రెడ్డి తనకు విద్యను బోధించిన ఉపాధ్యాయులను శాలువా, మెమెంటో తో ఘనంగా సత్కరించి తన కృతజ్ఞతను చాటుకున్నాడు. కార్యక్రమంలో న్యూ విజన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సిహెచ్ జికె ప్రసాద్,అకడమిక్ డైరెక్టర్ సిహెచ్ కార్తీక్ ప్రిన్సిపాల్ ఎండి.అబాద్ అలీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.







# 46 డివిజన్లో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ కన్నం వైష్ణవి, ప్రసన్న కృష్ణ

**ఖమ్మం కార్పొరేషన్ సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**



ఈ ఏడాది శ్రీ గణేశ ఉత్సవాల్లో భాగంగా చివరి రోజు పలుచోట్ల అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొని, అన్నదాన కార్యక్రమాలు అదేవిధంగా విశేష పూజ కార్యక్రమాలు నిర్వహించిన కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గణేష్ ఉత్సవాల ద్వారా ఐకమత్యం పెంపొందుతుందని ప్రజలందరూ ఒకే కుటుంబం వలె ఒకచోట చేరి కార్యక్రమాలు నిర్వహించడం సంతోషిదాయకమని వారు తెలిపారు. ఎవరి శక్తి కొలది వారు హితోదికంగా ఆర్థిక సహాయం చేసి మానవత్వాన్ని చాటుకున్నందుకు అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించిన కమిటీ సభ్యుల్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జ నాయకులు తొగరు భాస్కర్, ఎమ్మె రామకృష్ణ, సెల్వం జ్ఞానేశ్వర్, తుల్మా శ్రీనివాస్ బొల్లక శ్రీనివాస్, భైరోజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఓ నడిచే గ్రంథాలయం

**- గుండాల కృష్ణ**

**ఖమ్మం విద్యా విభాగం ప్టెంబర్ 5, ప్రభాతవార్త :**

సమాజ నిర్మాణం లో టీచర్లదే ముఖ్య భూమిక అని యస్ బీ ఐ టీ కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. గురుపూజోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక యస్ బీ ఐ టీ కళాశాల లో తనను మర్యాదపూర్వకం గా కలిసిన పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ విద్య కు ఉన్న పంచే గుణం ఈ ప్రపంచాన్ని నడిపిస్తోందని, పంచే గుణమే లేకుంటే ఈ ప్రపంచం శూన్యం అని అభిప్రాయపడ్డారు. తల్లి తండ్రి దైవం తో సమాన స్థాయిలో గురువులని నిలిపి గురుపూజోత్సవం జరుపుకోవడం మన భారత దేశ సాంప్రదాయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలోకళాశాల ప్రిన్సిపాల్ జి.రాజ్ కుమార్ ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ గుండాల ప్రవీణ్ కుమార్, శివ ప్రసాద్, రవీంద్ర బాబు, గంధం శ్రీనివాస్ పాల్గొన్నారు.




# మణుగూరులో ఘనంగా గురుపూజోత్సవం

## - అధ్యాపకులకు, ఉపాధ్యాయులకు ఘనసన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :



మణుగూరు మండలంలో శుక్రవారం ఆచార్య సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి, గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలతో పాటు పలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి ఉత్తమ ఉపాధ్యాయులు, అధ్యాపకులను సన్మానించారు. మణుగూరు మండల



విద్యాశాఖ, వాసవీక్లబ్‌ల ఆధ్వర్యంలో మణుగూరు జిల్లా పరిషత్ కోఎడ్యుకేషన్ పాఠశాల ఆవరణలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను, అధ్యాపకులను పూలమాలలు, శాలువాలతో సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, హెచ్ఎంలు యశోద, నాగశ్రీ, నాగేశ్వరరావు, మీరాహుస్సేన్, కోటేశ్వరరావు, బ్రహ్మయ్య, సురేష్, రామకృష్ణ, శంకర్, కిషోర్, వాసవీక్లబ్ అధ్యక్షులు మిట్టపల్లి శ్యామ్, బండారు నర్సింహారావు, కడవెండి విశ్వనాదగుప్త, వనమా లక్ష్మినారాయణగుప్త, చిత్తలూరి రమేష్‌బాబు, పుల్లారావు, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూనియన్ కొమరయ్య వర్ధంతి వేడుకలు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :




మణుగూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో శుక్రవారం యూనియన్ కొమరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత కొమరయ్య చిత్రపటానికి ఏఐటీయూసీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మణుగూరు ఏరియా పీవీకాలనీలోని ఏఐటీయూసీ కార్యాలయంలో క్రామేడ్ యూనియన్



కొమరయ్య వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి, జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, యడారి రమేష్, రాయల భిక్షం, జీవీ, ఎస్కే.సర్వర్, తోట రమేష్, ఏఐటీయూసీ ఏరియా బ్రాంచి సెక్రెటరీ వై.రాంగోపాల్, మేకల ఈశ్వర్‌రావు, పుల్లారావు, గోలి గంగాధర్‌రావు, ఆవుల నాగరాజు, నంబూరు శ్రీనివాస్, శనిగారపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఈపీ అపరేటర్‌లకు ప్రాక్టికల్ టెస్ట్‌లు

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05 ః

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 బేస్‌వర్క్‌షాప్ నందు శుక్రవారం కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో విధులు నిర్వహిస్తున్న తగిన అర్హతగల డీగ్రేడ్ ఈపీ ఆపరేటర్లకు అంతర్గత సీగ్రేడ్ ఆపరేటర్లుగా పదోన్నతుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొత్తగూడెం రీజియన్‌స్థాయిలో మణుగూరు, సత్తుపల్లి, కొత్తగూడెం, ఇల్లందు ఏరియాల్లో పనిచేస్తున్న, 2సంవత్సరాల సర్వీసు పూర్తిచేసి ధరఖాస్తు చేసుకున్న డీగ్రేడ్ ఆపరేటర్లు ఇంటర్వ్యూలకు హాజరయ్యారని, మౌఖిక, ప్రాక్టికల్ టెస్ట్‌లు నిర్వహిచామని, ఏరియా ఎస్వోటూ జీఎం బి.శ్రీనివాసచారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు శ్రీనివాస్, ఏజీఎం(పర్సనల్)



రాజేంద్రప్రసాద్, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, పీకేఓసీ పీఈ వీరభద్రుడు, ఎస్ఈ సుదర్శన్‌రెడ్డి, డీవైఎస్ఈ సీహెచ్ వెంకటేశ్వర్లు, ఈఈలు సతీష్, శ్రావణ్‌కుమార్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సింగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

## - ఆశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి

అశ్వాపురం, ప్రభాతవార్త,సెప్టెంబర్ 6 :

అన్నదానం మహాదానమని అన్నం పరబ్రహ్మ స్వరూపమని అశ్వాపురం సిఐ అశోక్ రెడ్డి అన్నారు.మొండికుంట లోని బొడ్రాయి బజార్ లో అక్కడి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన అక్కడి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి మాట్లాడారు. కులాలకు మతాలకు అతీతంగా లంభోదరుని నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవడం అభినందనీయమన్నారు. గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని



ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,గ్రామ పెద్దలు కమటం వెంకటేశ్వరరావు వివిధ పార్టీల నాయకులు,కమిటీ సభ్యులు, మహిళా భక్తులు, తదితరులు పాల్గొన్నారు

# నిమజ్జనంలో పోలీసుల సూచనలు తప్పక పాటించాలి

## - కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్

కొత్తగూడెం క్రైం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:




గణపతి నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని నిమజ్జనం జరగనున్నందున శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసుల సలహాలు, సూచనలు తప్పకుండా పాటించాలని కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గణేష్ నిమజ్జనం ఉత్సవాలపై నిర్వాహకులతో ఆయన సమావేశం నిర్వహించారు. సమయానికి నిమజ్జనోత్సవానికి గణేష్ విగ్రహాలను తరలించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని, ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదని, ఏవైనా సేమస్యలు తలెత్తితే ప్రతీ గణేష్ నిర్వాహకుడు బాధ్యత వహిస్తారని అన్నారు. చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. గణపతి విగ్రహాల ఊరేగింపులో నిర్వాహకులు రోడ్డుకు ఎడమ వైపున ఉండాలని, ఎవరూ ట్రాఫిక్ సమస్యలను సృష్టించకూడదని, ఎవరైనా బైక్‌లతో అతివేగంగా శబ్దాలు చేస్తే వారు చట్టం ప్రకారం బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సీఐలు కరుణాకర్, శివప్రసాద్, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లక్ష్మణ్, కేవీ రంగాకిరణ్, దారా రమేష్, వందనపు శ్రీధర్, చింటేశ్వర్‌రావు, కిరణ్‌లు పాల్గొన్నారు.




# చరవాణిలను అప్పగించిన పోలీసులు

పినపాక, ప్రభాతవార్త, సెప్టెంబర్ 05:




మండలంలో సీఈఐఆర్ పోర్టల్ సహాయంతో చెందించిన చచరవాణిలను పోగొట్టుకున్న బాధితులకు ఇ బయ్యారం పోలీసులు అందించారు. హెడ్ కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన పలువురి చరవాణిలను సి ఐ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు అందజేసినట్లుగా అయన తెలిపారు.చరవాణిలను పోగొట్టుకన్నవారికి ఈ ప్రక్రియ సహాయంతో ఉపశమనం లభించిందని సీఐ వెంకటేశ్వరావు తెలిపారు.చరవాణిల పోగొట్టుకు న్నపక్షంలో సీఈఐఆర్ పోర్టల్ తో ఫిర్యాదు చేయడం వలన ట్రేస్ చేసి తిరిగి పొందడం సులభమవుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# ఆర్థిక సహాయం అందించిన నేస్తం చారిటబుల్ ట్రస్ట్

అశ్వాపురం, ప్రభాతవార్త, సెప్టెంబర్ 6 :



అశ్వాపురం మండల కేంద్రానికి చెందిన నాలుగు నెలల వయసు గల చిన్నారి కేసోజు గన్విక అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో ఉండటంతో 12 లక్షల రూపాయలు ఖర్చు అవుతున్న విషయం తెలుసుకొని వారిది నిరుపేద కుటుంబం కావటంతో దాతలను కోరగా బూర్గంపహాడ్ మండలం మోరంపల్లి బంజర గ్రామానికి చెందిన నేస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ 10,000 రూపాయలను ఆర్థిక సహాయం అందించారు.ఈ పాప తల్లిదండ్రులు కేసోజు కృష్ణమాచారి,రేవతి.ఇతను ప్రయివేట్ కార్యాలయంలో గుమస్తాగా పనిచేస్తున్నాడు.వీరికి మొదటి సంతానంగా ఆడపిల్ల పుట్టడంతో వారి ఇంటికి మహాలక్ష్మి వచ్చిందని ఎంతో సంతోషంగా వున్నారు.వారి సంతోషాన్ని ఓర్చ లేని విధి చిన్న చూపుతో వారి కుటుంబంలో తీవ్ర విషాదం ఏర్పడింది,గత సోమవారం రోజున చిన్నారి గన్విక తీవ్ర అనారోగ్యంగా ఉండటం వలన భద్రాచలం లోని ప్రయివేట్ హాస్పిటల్ కు తీసుకెళ్లారు .అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు పాప కు పిట్స్ వచ్చిన విషయం తెలుసుకోలేక పోయారు,హాస్పిటల్ కు రావడానికి ఇంత సమయం ఆలస్యం అయినందున పిట్స్ వలన శ్వాస తీసుకోలేక పోవడం కారణంగా కిడ్నీ,లివర్ మరియు ఉపిరితిత్తులు ఇన్ఫెక్షన్ వచ్చింద న్నారు.సోమవారం నుండి బుధవారం వరకు రెండు రోజులు వైద్యం చేసిన కానీ పాప పరిస్థితి మెరుగు పడకపోవడంతో వెంటనే హైదరాబాద్ తీసుకెళ్ళమని చెప్పడంతో వెంటిలేటర్ సహయం తో వెళ్ళవలసిన పరిస్థితి కారణంగా హైదరాబాద్ వరకు ప్రయాణం కష్టమని బావించిన తల్లిదండ్రులు దగ్గరగా ఉంటుందని విజయవాడ లోని ప్రయివేట్ హాస్పిటల్ లో కు వెళ్ళడం జరిగింది.ప్రస్తుతం పాప గన్విక పరిస్థితి విషమంగా ఉన్నందున వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారు.ఒక్క రోజు కు లక్ష రూపాయలు వరకు ఖర్చు అవ్వడంతో ఆర్థిక స్థోమత లేని కారణంగా పాప తల్లిదండ్రులు కేసోజు కృష్ణమాచారి,రేవతి దాతలు సహాయం చేయాలని వేడుకుంటున్నారు.ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండా రెడ్డి మాట్లాడుతూ నాకు ఈ విషయం స్నేహితుడి ద్వార తెలిసిన వెంటనే పాప తండ్రి కృష్ణమాచారి కి ఫోన్ చేసి వివరాలు తెలుసుకోవడం జరిగిందని,వారి కుటుంబ సభ్యుల రోదన హృదయ విధారకంగా వుందని అందుకే వెంటనే స్పందించి చిన్నారి జ్ఞానవిక వైద్యం కోసం నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున రూ 10,000/ ఆర్థిక సహాయం ను ఫోన్ పే ద్వార కృష్ణమాచారి కి పంపించామని చెప్పడం జరిగింది.అంతేకాకుండా ఎవ్వరైనా దాతలు వుంటే చిన్నారి గన్విక కు ఆర్థిక సహాయం అందించి ప్రాణ భిక్ష ప్రసాదించాలని వారి కుటుంబ సభ్యులు తరుపున,నేస్తం ట్రస్ట్ తరుపున కోరారు.

## వినాయక మంటపంలో హోమపూజలు



**లక్ష్మీదేవిపల్లి, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:**

మండలంలోని శ్రీనగర్ కాలనీ పంచాయతీ సీనియర్ మాజీ తాజా ఎంపీటీసీ, విశ్వహిందూ పరిషత్ గణేష్ ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారు కొల్లు పద్మ దంపతులు హోమం పూజలు నిర్వహించి మాట్లాడుతూ... నవరాత్రులు పూజలు నిర్వహించి గౌరమ్మ తనయుడుని గంగమ్మ ఒడిలోకి పంపే సమయం రానే వచ్చింది మండపాలలో అంగరంగ వైభవంగా తీరొక్క ప్రసాదాలతో ఆ బొజ్జ గణపయ్య ని పూజించి. భక్తులకు అన్న ప్రసాదం తినిపించి మమ్మల్ని అందరినీ చల్లగా చూడమని ఆ గణేష్‌ని మళ్ళీ వచ్చే సంవత్సరం తిరిగి రావయ్యా అంటూ నిమజ్జనం చేస్తున్న ప్రతి ఒక్కరూ గోదావరి దగ్గర జాగ్రత్తలు పాటిస్తూ జాగ్రత్తగా వెళ్లి రావాలని చేతులు జోడించి కోరుకుంటూ ఇంటి దగ్గర మీకోసం మీ కుటుంబం ఎదురు చూస్తు ఉంటుందని మర్చిపోవద్దని అన్నారు. అనంతరం జై బోలో గణేష్ మహారాజ్ కీ జై మోరియా మోరియా గణపతి బప్ప మోరియా అంటూ భక్తులు నినాదాలు చేశారు.

## గంజాయి అక్రమ రవాణా కేసులో ఐదుగురికి జైలు శిక్ష జరిమానా

**కొత్తగూడెం లీగల్, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:**

గంజాయి అక్రమ రవాణా కేసులో ఐదుగురికి జైలు శిక్ష జరిమానా విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ( ఎన్డీపీఎస్ స్పెషల్ జడ్జి) ఎస్. సరిత మంగళ వారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.. 2022 మార్చి 8 న పాల్వంచ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ పరిధిలో ఏసీ ఎన్ఫోర్స్మెంటు హైదరాబాద్ ఎస్టిఎఫ్ స్క్వాడ్ ఎస్.కె లతీఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎక్సైజ్ సీఐ ఎస్హెచ్వో పాల్వంచ అప్పటి ఆర్ గుర్నాథ్ కలిసి తనిఖీ చేస్తుండగ పాల్వంచకు చెందిన భూక్యమహేష్, చలపూరి శివకృష్ణ, చెన్ను మహేంద్ర లు కలిసి హీరో హెచ్ ఎఫ్ డీలక్స్ బైక్ టి ఎస్ 28 జి 27175వాహనంలో 17 కిలోల 150 గ్రాముల పొడి గంజాయి ప్యాకెట్లు అక్రమంగా తీసుకెళ్ళు చుండగా పాల్వంచ మండలం రంగాపురం ఆటో స్టాండ్ వద్ద రికవరీ చేసి పాల్వంచ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఆర్. గుర్నాథ్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జ్ షీట్ దాఖలు చేశారు .కోర్టులో ముగ్గురు సాక్షులను విచారించారు. వాదోపవాదాలు విన్న అనంతరం పై ముగ్గురికి 5 సంవత్సరం ల కఠిన కారాగార శిక్ష, రూ .20,000 అందరికీ జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్‌ను పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.వి.డి. లక్ష్మి నిర్వహించారు. ఎక్సైజ్ ఎస్. హెచ్. ఓ. ఎం .ప్రసాద్, కోర్టు నోడల్ ఆఫీసర్ ఆర్ ప్రభాకర్, లైజాన్ ఆఫీసర్ మహమ్మద్ అబ్దుల్ ఘని (కోర్టు డ్యూటీ ఆఫీసర్) ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పిసి రామకృష్ణలు సహకరించారు

## యూనియన్ కొమురయ్య భవన్ ప్రారంభించిన ఎమ్మెల్యే కునంనేని...

**- కార్మిక క్షేత్రాల్లో కొమురయ్యకు ఘన నివాళులు**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:**



సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో అమరజీవి కామ్రేడ్ మనుబోతుల కొమురయ్య వర్ధంతి సందర్భంగా నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్ని బావుల డిపార్ట్‌మెంట్లలో యూనియన్ కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి కార్మికులు ఘన నివాళులర్పించారు. రుద్రంపూర్‌లో కొత్తగా నిర్మించిన ఏఐటీయూసీ కార్యాలయం యూనియన్ కొమురయ్య భవన్ ను కొత్తగూడెం శాసనసభ్యుడు, సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏఐటీయూసీ గౌరవాధ్యక్షుడు కామ్రేడ్ కునంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు మాట్లాడుతూ... అమరజీవి యూనియన్ కొమురయ్య కార్మిక వర్గానికి చేసిన సేవలను కొనియాడారు. ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టులపై తీవ్ర నిర్బంధాలు, కనిపించిన వెంటనే కాల్చివేతలు ఉన్న రోజుల్లో కూడా, మనుబోతుల కొమురయ్య శ్రమదోపిడీకి గురవుతున్న సింగరేణి బొగ్గుగని కార్మికుల దీన పరిస్థితిని చూసి చలించిపోయారని గుర్తుచేశారు. అందుకే, వారి కోసం 1940లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్‌ను స్థాపించి ఎన్నో పోరాటాలు చేసి అనేక హక్కులను సాధించారని అన్నారు. అనాడు కమ్యూనిస్టు నాయకులైన దేవూరి శేషగిరి రావు, మక్దూం మొయినుద్దీన్, రాజ్ బహద్దూర్ గౌర్, కె.ఎల్. మహేంద్ర వంటి యోధులతో కలిసి అనేక పోరాటాలు చేసి, కార్మికుల కోసం ప్రభుత్వంతో పోరాడి అనేక చట్టాలు సాధించారని తెలిపారు. చట్టాలపై పూర్తి అవగాహనతో వాటిని అమలుపరిచే విధంగా పోరాడేవారని కొనియాడారు. కొమురయ్య ఒక్క పిలుపు ఇస్తే బొగ్గుబాయిల నుండి ఒక్క బొగ్గు పెల్ల కూడా బయటకు రాకుండా కార్మికులు సమ్మె చేసి సమస్యలను పరిష్కరించుకునేవారని అన్నారు. నిజాం పాలన విముక్తి కోసం పోరాడిన ఆయనను కాల్చివేయడానికి నిజాం సైన్యం గాలించిందని, అయినప్పటికీ తన జీవితమంతా కార్మిక వర్గ పోరాటాలు చేస్తూ బొగ్గుగని కార్మికుల హక్కుల కోసం ధారపోసిన మహానాయకుడు కొమురయ్య అని ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు పంచుకున్నారు. తాను కూడా ఆయనతో కలిసి అనేక పోరాటాలలో పనిచేసిన అనుభవాలను కార్మికులతో పంచుకున్నారు. ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య మాట్లాడుతూ... కొమురయ్య కార్మిక సంఘానికి సుమారు 40 సంవత్సరాలు ప్రధాన కార్యదర్శిగా ఉండి అనేక హక్కులు సాధించారని తెలిపారు. వేతన కమిటీలో శాశ్వత సభ్యుడిగా ఉండి కార్మికులకు మెరుగైన జీతాలు, సౌకర్యాల కోసం పోరాడి సాధించారని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందిన తరువాత ఎటువంటి ఆధారం లేని సింగరేణి కార్మికులకు పెన్షన్ సాధించారని, కోల్‌ఇండియా కార్మికుల కంటే సింగరేణి కార్మికులకు రఘురామరెడ్డి అవార్డు ద్వారా అదనంగా ఒక ఇంక్రిమెంట్‌ను ఇప్పించారని గుర్తుచేశారు. కార్మికుల పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు, కాంట్రాక్టు కార్మికులకు పర్మినెంట్ హోదా కల్పించిన మహానాయకుడు కొమురయ్య అని అన్నారు. ఏఐటీయూసీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్‌కుమార్, జిల్లా కార్యదర్శి సాబిర్ పాషా, అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీరాస్వామి, బ్రాంచ్ సహాయ కార్యదర్శి గట్టయ్య,సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సుధాకర్,కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ కతర్ల రాములు, శేషగిరి రావు, సందెబోయిన శ్రీనివాస్, ఎస్. నాగేశ్వర రావు, గుమ్మడి వీరయ్య, హీరాలాల్, పీవీకే పిట్ కార్యదర్శి హుమాయూన్, వర్క్‌షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, ఏరియా స్టోర్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ కమల్, జీకేఓసీ ఇన్‌ఛార్జి పిట్ కార్యదర్శి ఎం.ఆర్.కే. ప్రసాద్, ఆర్‌సీహెచ్‌పీ సహాయ పిట్ కార్యదర్శి సురేందర్ తదితర కార్మిక సంఘం నాయకులు, సత్తుపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ భీమయ్య, నాయకులు బ్రాంచ్ సహాయ నాయకులు సూర్యప్రకాశ్, జాయింట్ కార్యదర్శి భరణి, జె వి ఆర్ ఒక పిట్ కార్యదర్శి నరసింహ రావు, కిష్టారం ఓసీ పిట్ కార్యదర్శి కిషోర్ కుమార్, కార్మికులు, సానుభూతిపరులు పాల్గొన్నారు.

## గణేష్ నికి పూజలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్...

**సత్తుపల్లి సెప్టెంబర్5 ప్రభాతవార్త :**



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు శ్రీనివాస టాకీస్ రోడ్ లో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రి వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వర రావులు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి సన్నిధిలో ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్, కే మహేష్ మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు లు ప్రారంభించి స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో షేక్ చాంద్ పాష పర్వతనేని వేణు అద్దంకి అనీలు క్లబ్ వెంకటేశ్వరావు మిద్దె శీను, బాబు, కమిటీ సభ్యులు హాజరైన వాళ్లలో ఉన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## ఆర్టీసీ డిపోను సందర్శించిన కరీంనగర్ జోన్ ఈడి సోలోమన్....

**- రాష్ట్రస్థాయి అవార్డులు అందుకుంటున్న సత్తుపల్లి డిపోను కితాబు ఇచ్చిన ఈడి**

**- మహాలక్ష్మీ పథకం సంస్థకు వరం లాంటిది ఈడి**

**సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:**




సత్తుపల్లి ఆర్టీసీ డిపో అభివృద్ధి పథంలో నడిపిస్తూ రాష్ట్రస్థాయిలో అనేక అవార్డులు అందుకుంటున్నందుకు ఉద్యోగులను ప్రత్యేకంగా కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ అభినందించారు. ప్రభుత్వం రాష్ట్రంలో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ఆర్టిసి సంస్థకు వరం లాంటిదని నేడు ఈ మహాలక్ష్మి పథకంలో భాగంగా సంస్థ పురోగతిని సాధిస్తుందని పూర్వవైభం తెచ్చేందుకు డ్రైవర్లు కండక్టర్ లో శక్తివంచన లేకుండా పనిచేస్తున్నారని ఈ సందర్భంగా ఈడి సోలోమాను అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపోను ఆయన శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా డిపో ఆవరణలో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి సిబ్బందితో కలిసి రీజియన్ మేనేజర్ మొక్క నాటారు. అనంతరం డిపో గ్యారేజ్ ని పరిశీలించి పలు సూచనలు చేశారు.కరోనా సమయంలో విపత్కర పరిస్థితులను ఎదుర్కొన్నామని అన్నిటినీ అధిగమించి నేడు అన్ని డిపోలను లాభాల బాటలో నడిపిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తూ వారిని గమ్యాలకు సురక్షితంగా చేర్చుతూ నామని చెప్పారు. ఆర్టీసీ సంస్థ మనకు అమ్మ లాంటిదని మనమంతా అక్క చెల్లెలు అన్నదమ్ముల వలె కలిసిమెలిసి ఉంటూ ముందుకు తీసుకెళ్లాలని ఈడి సూచించారు. తాను 1992లో విధుల్లో చేరానని అప్పట్లో సంస్థ రవాణాకు ఆధారంగా ఉండేదని ఆ తర్వాత ప్రైవేట్ వాహనాల రాకతో బస్సులలో జనాలను ఎక్కించేందుకు ఇబ్బందులు పడ్డామని కానీ నేడు మహాలక్ష్మి పథకంలో భాగంగా సంస్థ పురోగతిని సాధిస్తుందని పూర్వ వైభవంతెచ్చేందుకు డ్రైవర్లు కండక్టర్లు పనిచేస్తున్నట్లు చెప్పారు. మనందరి లక్ష్యం ఒక్కటేనని ఆర్టీసీ లక్ష్యమే మన లక్ష్యమని ఆ దిశగా సంస్థ నిర్దేశించిన ఛాలెంజ్లను అధిగమించాలని కోరారు. 1932 లో పుట్టిన ఆర్టీసీ మరో 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్నట్లయితే వందేళ్లు పూర్తవుతుందని చెప్పారు. అప్పుడు చిన్న బస్సుతో మన ప్రస్థానం ప్రారంభమైందని నేడు ఆర్డినరీ పల్లె వెలుగులు ఎక్స్‌ప్రెస్ లతోపాటు డీలక్స్ సూపర్ లగ్జరీ రాజధాని ఏసీలను నడిపిస్తున్నామని అన్నారు. మహాలక్ష్మి పథకం మనకు వరం లాంటిదని సంస్థ రోజుకు 35 నుంచి 50 లక్షల వరకు రాష్ట్రంలో ప్రయాణిస్తున్నారని ఈ క్రమంలో మనం వసతులను పెంచుకుంటూ పోతున్నామని పండగలు ట్రాఫిక్ సమయంలో అధిక సర్వేసులను ప్రయాణికులకు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు.మిగతా సమయంలో కూడా ప్రయాణికులు ఇబ్బందులు గమనించి ప్రత్యేక రోడ్లలో బస్సులను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడు ఆర్థికంగా ఎదగడంతో పాటు హాస్పటల్లో పాఠశాలలు పుణ్యక్షేత్రాలకు వ్యాపార రీత్యా బస్సులను ఆసరిస్తున్నట్లు పేర్కొన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆశ్రయిస్తున్న మహిళలను మనం అభినందించాలని అదేవిధంగా మగవారికి సైతం వారి సంఖ్య తగ్గట్టు గా డీలక్స్ సూపర్ లగ్జరీ రాజధాని ఏసీ బస్సులను తిప్పేందుకు సంస్కరణలో ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా ముత్యాల తలంబ్రాల బుకింగ్ లో డిపోను రాష్ట్రస్థాయిలో ముందంజలో నిలిపిన కార్గో ఎగ్జిక్యూటివ్ మునీర్ పాషా, విలేజ్ బస్ ఆఫీసర్ ఆనందరావు, డ్రైవర్ జయపాల్ ను ఘనంగా ఈడి సోలోమాన్ సన్మానించారు. కార్యక్రమంలో ఆర్ ఎం ఏ సాయిరాం డిప్యూటీ ఆర్ ఎం మల్లయ్య డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి అసిస్టెంట్ మేనేజర్ పి విజయ శ్రీ ఎం ఎఫ్ చిలువేరు సాహితితో పాటు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

## లయన్స్‌క్లబ్, వాసవిక్లబ్‌ల ఆధ్వర్యంలో గురువులకు సన్మానం

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):**
అశ్వారావుపేట మండల వ్యాప్తంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని జరుపుకునే టీచర్స్‌డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ క్రమంలో అశ్వారావుపేట లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో అశ్వారావుపేట, దమ్మపేట మండలాలకు చెందినటువంటి గురువులను ఘన



ంగా సన్మానించారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లక్కినేని నరేంద్రబాబు అధ్యక్షతన యూఎస్ ప్రకాష్‌రావు, అద్దంకి లక్ష్మీనారాయణ, ప్రభుత్వ కళాశాల లెక్చరర్ అరవింద్, కొరాని చలపతిరావు, సదాశివ మాస్టారు తదితరులను ఘనంగా సన్మానించికొనియాడినారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్లైన్ మెంబర్స్ కోటగిరిమోహన్‌రావు, బలమూరి సూర్యరావు, దార మల్లికా ర్జునరావు, ఐతమ్‌వెంకటేశ్వరరావు, బ్రహ్మరావు, డి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

**వాసవిక్లబ్ ఆధ్వర్యంలో:**



వాసవిక్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్‌డే నిర్వహించి పట్టణానికి చెందినభూపతిమాష్టార్‌ను ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షులు సత్య వరపుబాలగంగాధర్ ఆధ్వర్యంలో చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో భోగవల్లిరాంబాబు, జల్లిపల్లి లోకనాథ్, జల్లిపల్లి శ్రీనివాసరావు, నడిపల్లి చందు, జల్లిపల్లి మణికంఠ తదితరులు పాల్గొన్నారు.



# ఉపన్యాసంలో రామ్‌చరణ్‌కు బహుమతి

**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):**
స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో గురుపూజోత్సవం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో పాఠశాలకు చెందిన 6వ తరగతి చదివే విద్యార్థి కందికట్ల తేజా రాంచరణ్ అద్భుతంగా మాట్లాడి ఔరా అనిపించుకున్నాడు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితవిశేషాలను గురించి, గురువు గొప్పదనాన్ని గురించి విశ్లేషణ చేస్తూ చక్కని ఉపన్యాసం ఇచ్చాడు.



స్థానిక ఎంఎల్ఎ జారె ఆదినారాయణ సదరు విద్యార్థిని అభినందించి బహుమతి అందచేసి విద్యార్థిని తీర్చిదిద్దిన ఉపాధ్యాయులు ఎంతో గొప్పవారని ఈ విద్యార్థికి గొప్ప భవిష్యత్తు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.ప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.హరిత, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):**
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం డాక్టర్‌సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని మండలంలోని గండుగులపల్లిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను జరిపారు. ఈసందర్భంగా సర్వేపల్లి చిత్రపటానికి ఎమ్మెల్యే జారె



పూలమాల వేసి నివాళులుఅర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవానికి నాంది పలుకుతూ గురువులత్యాగస్ఫూర్తిని స్మరించుకున్నారు. అనంతరం దమ్మపేట మండల కేంద్రంలోట్రైబెల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల, జూనియర్ కళాశాలలో(గురుపూజోత్సవ) ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు



ముఖ్య అతిథిగా హాజరై ఉపాధ్యాయదినోత్సవ వేడుకలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మండల స్థాయిలోఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయులను సన్మానించి జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, ఎంఈఓ లక్ష్మీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు లైన్స్ క్లబ్ సన్మానం

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 5 (ప్రభాత వార్త):**
సెప్టెంబర్ 5 ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లైన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట వారి ఆధ్వర్యంలో దమ్మపేట మండలంలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాళ్లు కొనుసోతు సూర్య వేణి, దీపికలను ఘనంగా సన్మానించడం జరిగింది.



ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట అధ్యక్షుడు అంకత ఉమామహేశ్వరరావు వ రా ట్లా డు తూ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో విద్యార్థినీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నటువంటి ఉపాధ్యాయులను లైన్స్ క్లబ్ ఆఫ్ దమ్మపేట తరఫున సన్మానించడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి రాసూరి వేణుగోపాలరావు, పసుమర్తి ముక్తేశ్వరరావు, పసుమర్తి రామభద్రం, కొనుసోతు రూప్ సింగ్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ కొమరయ్య సేవలు చిరస్మరణీయం

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీమ్

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):**
కామ్రేడ్ మనుబోతుల కొమరయ్య సేవలు చిరస్మరణీయమని సిపిఐ నియోజకవర్గకార్యదర్శి సయ్యద్ సలీమ్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పార్టీకార్యాలయంలో కొమరయ్య 29వ వర్ధంతిని నిర్వహించి కొమరయ్య చిత్రపటానికిపూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సలీమ్ మాట్లాడుతూకామ్రేడ్ మనుబోతుల కొమరయ్య ఎన్నో ప్రజా ఉద్యమాలలో, ఏఐటియుసి ఉద్యమాలలోక్రియాశీల పాత్ర పోషించారని, సింగరేణి లో యూనియన్ ఏర్పడడానికి ఎంతో కృషిచేశారని, సామాన్య వ్యక్తి స్థాయి నుండి సిపిఐ, ప్రజా సంఘాలలో జాతీయనాయకునిగా ఎదిగిన ఆయన ప్రస్థానం స్ఫూర్తిదాయకమన్నారు. కొమురయ్యసింగరేణిలో కార్మిక సంఘం నిర్మించి కార్మికుల అందరిని ఒకే గొడుగు కిందికితీసుకురావాలని సంకల్పంతో 1942 మే 1న సింగరేణి కాలరీస్ వర్కర్స్‌యూనియన్ స్థాపించిన వారిలో ఒకరిగా యూనియన్ ద్వారా కార్మిక వర్గశ్రేయస్సుకు నిరంతరం పాటుపడిన గొప్ప వ్యక్తి కొమరయ్య అని కొనియాడారు. ఇంతటి ఘన చరిత్ర కలిగిన సింగరేణి కార్మికుల ప్రియతమ నేత మనుబోతుల కొమరయ్యసింగరేణి సంస్థ ఉన్నంత కాలం కార్మికుల గుండెల్లో గుడి కట్టుకొనినిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోగన్నిన రామకృష్ణ, వగ్గెలఅర్జునరావు, విజయ్‌కాంత్, సయ్యద్ జాకీర్, జక్కం బలరాం, ముత్తు, ఎస్కెలాలు, పి చిన్నారావు, ఎస్.కె నాగు, గద్ద సూర్యకుమారి, రోహిణి, కలపాలరమేష్ సిపిఐ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా దొడ్డ

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):**



మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుగా దొడ్డ రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా దొడ్డ రమేష్ మాట్లాడుతూ మెచ్చ నాగేశ్వరరావు సిఫారసుతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు పార్టీ ఆదేశానుసారం తనను అధ్యక్షుడిగా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అలాగే పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తానని తెలిపారు. సందర్భంగా పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, పార్టీ నిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కేటీఆర్, జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మచ్చ నాగేశ్వరావు లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జారె

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):**
గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రం అశ్వారావుపేటలోనిబస్టాండ్ సెంటర్‌లో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీగణపతి దేవాలయం వద్దశుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలోపాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ స్వామివారిని దర్శించుకొనిప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యేజారె ప్రారంభించారు. స్వామివారి కృప నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే జారె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జూపల్లిరమేష్, ఉత్సవ కమిటి సభ్యులు, భక్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోలీసుల అదుపులో జూదరులు

**దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని చిన్న గొల్ల గూడెం గ్రామ శివారులో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. వారి వద్ద నుండి రూ:26,10 నగదు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నమని మరొక ఏడుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# సంత వేలంపాట లో పెరిగిన ఆదాయం

**గతంలో కంటే 1,33,000 అదనపు రాబడి**

**సంత అభివృద్ధికి సహకరించండి ఈవో**

కారేపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

కారేపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ (సంతగుడి) ప్రాంగణంలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంతలో క్రయ,విక్రయాలకు సంబంధించి కొనుగోలుదారులు,అమ్మకం దారుల నుండి రుసుము వసూలు చేసుకునే లైసెన్స్ హక్కులకు సంబంధించిన బహిరంగ వేలంపాట లో గత సంవత్సరం కంటే 1,33,000 అదనపు రాబడి సమకూరింది. . అయితే ఆగస్టు 25వ తేదీన ముగ్గురు పాటదారులు వేలం పాటలో పాల్గొనగా ఎండోమెంట్ శాఖ నిర్దేశించిన టార్గెట్ కు అనుగుణంగా పాట రాకపోవడంతో వాయిదా వేసిన వేలం పాట శుక్రవారం ఆలయ ఈఓ నల్లమోతు శేషయ్య అధ్యక్షతన నిర్వహించారు.. గత సంవత్సరం వేలం పాట ద్వారా ఐదు లక్షల 30 వేల ఆదాయం లభించింది అన్నారు. అయితే



పండితాపురం కు చెందిన మేకల మహేష్ బాబు యాదవ్ ఆరు లక్షల 63 వేల రూపాయలకు పాటదారులు వేలంలో దక్కించుకున్నారు. పాటదారులు ప్రారంభం నుండి వేలం పాటను పాడాలని ఆసక్తి కనబరచడంతో అధికారులు సైతం ఊహించని దానికంటే అదనంగా 1,33,000 లభించింది. ఈ సందర్భంగా వేలంపాట దక్కించుకున్న మహేష్ బాబు యాదవును ఆలయ ఈవో శాలువా కప్పి సన్మానించారు ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ. ఈ సంతలో క్రయ,విక్రయాలకు సంబంధించి కొనుగోలుదారులు,అమ్మకం దారుల నుండి రుసుము వసూలు చేసుకునే లైసెన్స్ హక్కులకు సంబంధించిన బహిరంగ వేలంపాట ను విజయవంతం చేసినందుకు పాటదారులకు గ్రామస్తులకు పత్రికా మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధి కోసం దేవాదాయ చేపిన చేస్తున్న కృషికి అందరూ సహకరించాలని కోరారు.లైసెన్స్ కాల పరిమితి కేవలం ఒక సంవత్సరకాలం పాటు మాత్రమే ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది ఖమ్మం డివిజన్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్ సత్యం సొంత మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య సొసైటీ డైరెక్టర్ డేగల ఉపేందర్ సంపత్ కుమార్ పాటదారులు రాము వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు గ్రహీత సన్మానించిన ఐటీడీఏ పి ఓ

కారేపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

మండలం లావుడియా తండా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే లోతు రాములు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. పాఠశాల హెచ్ఎం రాములు పనితీరు విద్యార్థుల ప్రగతి ఇతర అంశాలలో చూపిస్తున్న ప్రతిభకు విద్యాశాఖ అధికారులు ఎంపిక చేశారు. అవార్డు గ్రహీత కే లోతు రాములును ఐటీడీఏ భద్రాచలం ప్రాజెక్టు ఆఫీసర్ బి రాహుల్ డిడి మణమ్మ ఏ సి ఎం ఓ రమేష్ శుక్రవారం భద్రాచలంలో గిరిజన భవనంలో జరిగిన కార్యక్రమంలో శాలువ కప్పి ప్రశంసా పత్రము మెమొంటోను అందజేశారు.ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు క్రమశిక్షణతో



పాటు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వివిధ అభివృద్ధి చేపట్టిన కారణంగా బెస్ట్ టీచర్ అవార్డు లభించింది. పిల్లలకు సులభమైన రీతిలో అర్థమయ్యే విధంగా ఐటీడీఏ ప్రాజెక్టు ఆఫీసర్ ప్రవేశపెట్టిన ఉద్దీపకము ఇంగ్లీష్ గణితం సబ్జెక్టులలో పిల్లలకు శిక్షణ ఇవ్వడంలో హెచ్ఎం విశేషంగా కృషి చేశారు ప్రధానంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గ్రామస్తుల సహకారంతో అమ్మ ఆదర్శ పాఠశాల పనులు చేయించారు ప్రధానంగా పిల్లలు త్రాగేందుకు ఆరో ప్లాంట్ ద్వారా సురక్షి తమైన నీరు, విద్యుత్ సౌకర్యం పిల్లలకు టాయిలెట్ సౌకర్యాలను వేగవంతంగా పూర్తి చేసేందుకు సహకరించారు. అధికారులు ఇచ్చిన సమయంలోనే పాఠశాలకు కావలసిన మోలిక సదుపాయాలు హెచ్ఎం పర్యవేక్షణలోనే పూర్తి చేశారు. ఉపాధ్యాయుని పనితీరు అధికారుల సంతృప్తి చెందడంతో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వరించింది. బెస్ట్ టీచర్ అవార్డు పొందిన హెచ్ఎం ను పేరెంట్స్ కమిటీ ఉపాధ్యాయులు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

# రహదారులకు మరమ్మత్తులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలి.

**తాటిపూడిలో రాస్తారోకో చేపట్టిన సిపిఎం నాయుకులు**

కొణిజర్ల సెప్టెంబర్ 05 ప్రభాత వార్త:

వర్షాలకు దెబ్బతిని పాడైన రోడ్లకు తక్షణమే మరమ్మతులు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం కొణిజర్ల కమిటీ నాయకుల బృందం మండల శివారు గ్రామం, వైరా మండల పరిధిలో తాటిపూడి గ్రామం వద్ద శుక్రవారం రాస్తారోకో చేపట్టారు. వైరా నుండి మధిర ప్రధాన రోడ్డు రహదారి తాటిపూడి గ్రామ కూడలి నుండి చిన్నమునగాల, కొష్టాల గ్రామాలకు వెళ్ళు ఆర్ అండ్ బి రహదారిపై వర్షాలకు గుంతలు పడి అధ్వానంగా మారి నిరంతరం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, తక్షణమే ఇట్టి మూడు రహదారులు వెంటనే మరమ్మతులు చేపట్టి వాహన ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఐ(ఎం) కొణిజర్ల మండల కమిటీ రాస్తారోకో చేసి డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, సుంకర సుధాకర్, కొనిజర్ల సిపిఐ(ఎం) మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావులు మాట్లాడుతూ కొనిజర్ల మండలానికి సంబంధించి పెద్ద మునగాల, రెడ్డిగూడెం,కొండ వనమాల, కొత్త కాసారం,పాత కాసారం,చిన్న మునగాల గ్రామ ప్రజలు నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు తాటిపూడి మీదుగా వైరా పట్టణానికి వారి వారి అవసరాల నిమిత్తం




ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు వైరా టు మధిర ప్రధాన రహదారి రోడ్డులో తాటిపూడి గ్రామం వద్ద ఆర్ అండ్ బి రహదారికి ఇరువైపులా సైడ్ డ్రైయిన్లు లేకపోవడం దృష్ట్యా వర్షపు నీరు రోడ్డుపై రోజుల తరబడి నిలబడి ప్రయాణించడం వల్ల తాటిపూడి గ్రామంలో ఆర్ అండ్ బి రోడ్డు నిరంతరం పూర్తి స్థాయిలో పాడతూ ఉంది.ఇట్టి సమస్యకు శాశ్వత పరిష్కారం చూడకుండా ఎప్పటికప్పుడు తగు మాత్రపు చర్యలు చేపట్టి ఆర్ అండ్ బి అధికారులు చేతులు దులుపుకోవడం శోచనీయం. కాగా ఇదే తాటిపూడి గ్రామంలో ఘతంలో ఎంతోమంది ప్రయాణికులు వాహనాల ప్రమాదాలు గురై ప్రాణాలు కోల్పోతూ, కాళ్ల చేతులు విరిగి, గాయాల పాలైన ఘటనలు అనేకం లేకపోలేదు.అదే తాటిపూడి నుండి చిన్నమునగాల టు పెద్ద మునగాల వెళ్లే ఆర్ అండ్ బి రహదారి తాటిపూడి గ్రామం లో ఒక కిలోమీటర్ పొడవునా రోడ్డు గుంతలమయమై ప్రయాణికులు ప్రయాణించడానికి అనువుగా లేని దుస్థితి నెలకొనగా, కొష్టాల గ్రామానికి కాలువ కట్టమీద వేసినటువంటి బీటీ రోడ్డు కూడా చాలా చోట్ల పాడైపోయింది. ఇలా పాడైనా రోడ్లకు మర మ్మతులు చేయకపోతే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడతారునే సోయి లేకుండా ఆర్ అండ్ బి అధికారులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు మొద్దు నిద్ర పోతున్నారని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే గాని ఈ జిల్లాలో ముగ్గురు మంత్రులు గాని నిరంతరం ఈ రోడ్ల మీదనే ప్రయాణం చేస్తారు కానీ ఈ రోడ్ల యొక్క దుస్థితిని గత కొన్ని నెలలుగా ఏ ఒక్కరు పట్టించుకోకపోవడం దురదృష్టకరం అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు ప్రజాప్రతినిధుల మొద్దు నిద్రను లేపటానికి మాత్రమే రాస్తారోకో నిరసన ఉద్దేశమని తెలిపారు.తక్షణమే పాడైన రోడ్లను వెంటనే మరమ్మతులు చేయకపోతే,మున్ముందు పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమ మార్గం పట్టాల్సి ఉంటుంది అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) డివిజన్ కమిటీ మెంబర్ తాతా పద్మ, సిపిఎం వైరా రూరల్ మండల కమిటీ సభ్యులు తూము సుధాకర్, సిపిఐ(ఎం) చిన్నమునగాల సిపిఐ(ఎం) శాఖ కార్యదర్శి చింతనిప్పు నరసింహారావు, చింతనిప్పు శ్రీనివాసరావు, చెరుకుమల్లి పురుషోత్తం, పాప గంటి ఆశీర్వాదం, తాతా వెంకటయ్య, పాప గంటి కోటేశ్వరరావు, సుంకర సూర్జిత్, రామాల కమలాకర్, కంపసాటి కరుణాకర్, పాపగంటి వెంకటేష్, తాత నాగేశ్వరరావు,కస్తాల సురేష్, గమిడి నరేష్, కంపసాటి శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## ఆర్టీసీ బస్సును పునరుద్ధించాలి



కారేపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

ఏజెన్సీ ప్రాంతాలలో రవాణా సౌకర్యం పట్ల ప్రభుత్వం నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు విమర్శించారు. కారేపల్లి మండలం మాణిక్యారం లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలకు నిర్వహిస్తున్న బస్ సర్వీసులు ఎప్పుడూ వస్తాయో ఎప్పుడు రద్దు అవుతాయో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఖమ్మం నుండి గాదెపాడు నడుచు ఆర్టీసీ సర్వీసు వారం రోజులుగా నడవటం లేదని తెలిపారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం దానికి అనుగుణంగా బస్ సర్వీసులు పెంచకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గిరిజన గ్రామాలలో పారిశుద్ధం అధ్వానంగా తయారైందని గ్రామ పంచాయతీలకు నిధులు లేక పారిశుధ్య పనులు చేపట్టడం లేదన్నారు. గ్రామాల్లో అంతర్గత రహదారులు, లింకు రహదారులు గుంతల మయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా మారాయని వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. ముందస్తు చర్యలు లేకపోవడమే యూరియా కొరతకు కారణమన్నారు. వర్షాలతో దెబ్బతిన్న పంటలకు వెంటనే నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు కరపటి సీతారాములు, కల్తీ రామచంద్రయ్య, పాయం వెంకన్న, కరపటి లక్ష ్మయ్య, సాగపోయిన లక్ష ్మయ్య, కరపటి సీతమ్మ, పాయం ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



జేకారేపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారం గ్రామపంచాయతీలో పలు బాధిత కుటుంబాలకు మాదారం గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మాదారం గ్రామానికి చెందిన రెండు లచ్చమ్మ గురువారం మృతిచెందగా కుటుంబ సభ్యులను ఓదార్చి 5000 రూపాయల నగదు 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. అదేవిధంగాఇటీవల మరణించిన రావుల దుర్గమ్మ కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి దశదినకర్మలకు భాగం నాగేశ్వరరావు 10 వేల రూపాయలు 50 కేజీల బియ్యం ఇచ్చారు. ఇటీవల కాలంలో పాల్వంచలో పాదారి ప్రమాదంలో మరణించిన తూర్పాటి రాజు కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పిస్తూ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పిస్తూ మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు లు 10వేల రూపాయలు నగదు 50 కేజీల బియ్యాన్ని అదేవిధంగా మాదారం గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్షేక్ జమీల తల్లి మృతి చెందగా బాధిత కుటుంబానికి దశదినకర్మల కోసం 5000 రూపాయలు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు ధారావత్ వినోద్ నాయక్ తాళ్లూరి రాంబాబు పాస్టర్ ఏలియాకోయిల శ్రీనివాస్ కావేటి నాగయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో మహా అన్న ప్రసాదం వితరణ...

**- అన్న ప్రసాదాన్ని ప్రారంభించిన డాక్టర్ మట్టా, ఏసిపి, సీఐలు**

**- 5 వేలమందికిపైగా ప్రసాదం స్వీకరించిన భక్తులు...**

*సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :*





సత్తుపల్లి శ్రీ కోదండ రామాలయ ప్రాంగణంలో నిర్వహిస్తున్న వాసవి గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఆశ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ఏసిపి అని శెట్టి రఘు సత్తుపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ తుమ్మల పల్లి శ్రీహరి లు హాజరై గణనాథుని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ వందన సత్యనారాయణ కో చైర్మన్ శెట్టి శ్రీధర్ కమిటీ బాధ్యులు అతిధులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మహా అన్నప్రసాద కార్యక్రమాన్ని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, ఏసీబీ ఏ రఘు, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి లు ప్రారంభించి స్వయంగా భక్తులకు వడ్డించారు. అన్నప్రసాద కార్యక్రమానికి 5000 వేల పై చిలుకు భక్తులు విచ్చేసి స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారని, చైర్మన్ వందనపు సత్యనారాయణ, కో చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్ లు తెలిపారు. ఉత్సవ కమిటీ ఏర్పాట్లు చాలా బాగున్నాయని భక్తులకి ఎటువంటి అసౌకర్యం లేకుండా ఏర్పాటు చేశారని డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఏసీపీ, సీఐ,లు ఉత్సవ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో కిరణా మర్చంట్స్ కల్యాణ మండపం అధ్యక్షులు గుడిమెట్ల గాంధీ వాసవి క్లబ్ అధ్యక్షులు షరాబు శివనాథ ప్రభు నీలాద్రి ట్రస్ట్ బోర్డు మెంబర్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్ కుమార్ ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండు ఉమామహేశ్వరరావు రతికంటి సత్యబాబు పోలిశెట్టి శ్రీ శివకుమార్ దోసపాటి ప్రసాద్ గుండు శ్రీనివాసరావు, సత్యనారాయణ, కిషోర్, రామకృష్ణ, ప్రసాద్, సతీష్, వినయ్ కుమార్ తదితరులు సేవలందించారు. పట్టణంలోని తుమ్మూరు రామారావు వీధిలో ఏర్పాటు చేసిన గణనాథుని మండపం కృషి బైపాస్ రోడ్డులో ఏర్పాటుచేసిన గణనాథుని మండపాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్, ఏసీపీ అనిశెట్టి రఘు సిఐ తుమ్మలపల్లి శ్రీహర్లు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ప్రాంగణాల్లో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి స్వయంగా భక్తులకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు మాజీ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోటసుజలా రాణి, చల్లగుండ్ల నరసింహారావు, ఇమ్మినేని ప్రసాదు, కమల్ పాషా, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*పెనుబల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*



భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల అందరికీ ఉపయోగపడే విధంగా జీఎస్టీ ని 28 శాతం ఉన్న పన్నును 18 శాతానికి, 18 శాతం ఉన్న పనులను ఐదు శాతానికి తగ్గించి దేశ ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా చేసినందుకు పెనుబల్లి మండలం సెంటర్లో మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు ఆధ్వర్యంలో శుక్రవారం నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి పడగల మధుసూదన్, మండల ప్రధాన కార్యదర్శి గాయం నాగరాజు, మండల కార్యదర్శి కోటా సుధాకర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు చెక్కిలాల మంగేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు సత్యనారాయణ రెడ్డి, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, కిరణ్, నాగబండి వెంకటేశ్వరరావు నాయుడు, గోవర్ధన్, రమేష్, పాలెపు సతీష్, ఆసంటి వినయ్, మోహన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో భువన్నపాలెంలో స్థానిక సమస్యలపై సర్వే

*పెనుబల్లి, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని భువన్నపాలెం గ్రామంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వే అనేక సమస్యలు వెలుగు చూశాయి. ఈ సందర్భంగా జరిగిన సభ గ్రామ శాఖ కార్యదర్శి దేవర నారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సభలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ వీధిలైట్లు వెలగక మూడు నెలలు అవుతుంది. కనీసం బ్లీచింగ్ చల్లే పరిస్థితి కూడా కనపడటం లేదని, ప్రజలు విషరాలతో ఇబ్బంది పడుతున్నారని, అక్కడ మురికి నీటితో వీధులు ఉన్నాయని గ్రామంలో, ఉపాధి హామీ పనులు చేయించుకొని, 200 మందికి గత నాలుగు నెలల నుండి పెండింగ్ కూలి ఇవ్వకుండా నిలుపుదల చేశారని, ఉపాధి హామీ కూలీలకు పెండింగ్ ఉన్న కూలీలను తక్షణమే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, తక్షణమే అధికారులు చర్యలు తీసుకొని సమస్యలు పరిష్కారం చేయాలని, లేని పక్షంలో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరిక చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ చిరంజీవి, చిమట విశ్వనాథం, ఈడా వెంకటేశ్వరావు, సంపసాల వెంకటరామయ్య, కృష్ణ శెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వీరబ్రహ్మేంద్ర నగర్‌లో గంగమ్మ ఒడికి గణపయ్య

*కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*



కల్లూరు మున్సిపల్ పరిధిలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర నగర్ వినాయక చవితి నవరాత్రుల పురస్కరించుకొని గణేష్ ఉత్సవ కమిటీ, సత్తెనపల్లి శ్రీరామచారి ఆధ్వర్యంలో, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వినయక నిమజ్జనం సందర్భంగా గణపతి హోమములు, అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించి, విగ్రహ దాతలు పథకమురి నరసింహాచారి, పథకమురి రాము దంపతులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి, మండల నాయకులకు భారీ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు తూముల శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి పోలోజు గోపాచారి, కోశాధికారి, రామడుగు కృష్ణమాచారి, పోలోజు సుధాకర చారి, కంభంపాటి నరసింహాచారి, సంగోజు రవీంద్ర చారి, పోలోజు సత్యనారాయణ చారి, పోలోజు శ్రీనివాసచారి, పథకముడి శ్రీకాంతాచారి, రామడుగు శ్రీనివాసాచారి, ముచ్చర్ల వెంకట వరప్రసాద్, ముచ్చర్ల వేణుమాధవాచారి, విశ్వనాధుని నరసింహ చారి, సుంకర రమేష్, కాపర్తి ఉమాశంకర్, చింతోజు నాగభూషణాచారి, పులికొండ జనార్ధన చారి, ఆలయ ప్రధాన అర్చకులు, శివనాద చారి, గౌరవ అతిధులు లక్కినేనికృష్ణ, లక్కినేని రఘు, ఏనుగు సత్యంబాబు, పెద్ద బోయిన శ్రీనివాసరావు, మేకల కృష్ణ, బత్తుల రాము, రాజబోయిన శ్రీనివాసరావు, తోట సుబ్బారావు, కట్ట ఆర్లప్ప, మాజీ జడ్పిటిసి జరపలా లీలావతి, గుగులోతు జ్యోతి, ముకర విజయ రావు, పిల్లలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించిన తాసిల్దార్, కమిషనర్...

*సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :*



గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా పట్టణంలో పలు వీధులలో ఏర్పాటుచేసిన గణేష్ మండపాల్లో కొలువుదీరి 11 రోజులు పాటు పూజలు అందుకున్న గణనాధులను శనివారం అయ కమిటీల ఆధ్వర్యంలో నిమజ్జనం చేయనున్నారు. శనివారం మధ్యాహ్నం నుంచి గణనాధుని పట్టణం వీధులలో ప్రత్యేక వాహనాలలో ఊరేగింపుగా నిర్వహించి అనంతరం బేతుపల్లి చెరువుల్లో ప్రతి సారీ నిమజ్జనం చేస్తుంటారు. దీనిలో భాగంగా ఈ సంవత్సరం కూడా బేతుపల్లి చెరువులో నిమజ్జనం రాత్రి సమయం అవుతుండటంతో అక్కడ ఏ విధమైనటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రత్యేక విద్యుత్ దీపాలను ఏర్పాటు చేసి గణనాధుని నిమజ్జనం చేయటానికి కల్లూరు ఏసిపి అనిశెట్టి రఘు, సీఐ తుమ్మలపల్లి శ్రీహరి, తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ కే నరసింహ శుక్రవారం చెరువు వద్దకు వెళ్లి ప్రత్యేక చర్యలు చేపట్టారు. గణనాధుని చెరువులో ముంచేటప్పుడు ఎలాంటి ప్రమాదాలు ఎవరికీ ఇబ్బంది కలక్కుండా ఉండేందుకు క్రేన్ సూపర్వైజర్లకు అధికారులు తగిన సూచనలు అందజేశారు.

# సత్తుపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం....

*సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త :*



సత్తుపల్లి పట్టణంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా మున్సిపల్ ఆఫీసు ఎదురుగా ప్రధాన రహదారి పక్కనే ఉన్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహానికిరాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యాపకుడి నుండి భారత రాష్ట్ర పతిగా ఉన్నత శిఖరాలను అధిరోహించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని కొని ఆడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు గురువులు అందరికి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజాల రాణి గణేష్, పింగళి శామ్యూల్, సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, ఐ శ్రీను, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, పాల్గొన్నారు.




# ప్రధానమంత్రి మోడీ చిత్రపటం కు పాలాభిషేకం చేస్తున్న బిజేపి నేతలు

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

సామాన్య పేద ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల పై జి.ఎస్.టి పన్నులను తగ్గించడమే గాక జీరో పర్సెంట్ కు తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నేలకొండపల్లి మండల బిజేపి అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శుక్రవారం స్థానిక పిఎస్ఆర్ సెంటర్ నందు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటంకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా పాగర్తి సుధాకర్ మాట్లాడుతూపేద ప్రజలకు అవసరమైన నిత్యావసర వస్తువుల పై జి.ఎస్.టి పన్నులను 28 శాతం, 18 శాతం, 12 శాతం, 5 శాతం ఉన్న పన్ను రేట్లను భారీగా తగ్గించి అనేక నిత్యవసర వస్తువులను జీరో పెర్సెంట్ కు తీసుకు రావడం వల్ల వస్తువుల ధరలు తగ్గడం వల్ల దేశవ్యాప్తంగా చిరు వ్యాపారులకు, పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన చెప్పారు. ఇదొక గొప్ప చారిత్రాత్మక నిర్ణయమని ఆయన అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు మన్నె కృష్ణారావు, పార్టీ మండల సీనియర్ నాయకులు భవనాసి దుర్గారావు, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు బాజా రామకృష్ణ, మల్లెబోయిన గోవిందారవు, ఉపాధ్యక్షులు కొండా హర్షవర్ధన్, యవమోర్చా మండల కన్వీనర్ తంగేళ్ల సతీష్, కిసాన్ మోర్చా మండల కన్వీనర్ కళ్యాణం నాగేశ్వరవు, మండల మహిళ అధ్యక్షురాలు కందరబోయిన వేంకటరమణ, బిజేపి మండల ప్రచార కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం, మండల బిజేపి నాయకులు గెల్లా చక్రపాణి, పిట్టల సూరిబాబు, కంటు లక్షి ్మనారాయణ, కాళంగి వెంకటేశ్వర్లు, శేషగిరి, వీరబాబు, నాగసాయి, భూలక్షి ్మ, గోపి, రాధాకృష్ణ, నాగరాజు, బొల్లా వెంకటేశ్వర్లు, క్రాంతి శ్రీను, కాశయ్య, మురళి, కొండలు పాల్గొన్నారు.




# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీత బి.చలపతిరావు

## సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు,సన్మానం.

*నేలకొండపల్లి, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

ఆరెగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, నేలకొండపల్లి మండలం ఇన్చార్జి ఎంఈఓ బి.చలపతిరావు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాదులో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో భాగంగా బి.చలపతిరావుకు రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును, ప్రశంసా పత్రాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆరెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో ఆచార్లగూడెం, ఆరెగూడెం, కోనాయిగూడెం గ్రామాలు ఉన్నాయి. బడిలో విద్యార్థుల సంఖ్య పెంపుదల కోసం ఉపాధ్యాయులు మూడు గ్రామాలకు సొంత ఖర్చులతో ఆటోలు ఏర్పాటు చేశారు. అంతే కాకుండా విద్యార్థులకు ఉదయం, సాయంత్రం రెండు పూటలా బోధించేందుకు ట్యూటర్ ను ఏర్పాటు చేశారు. దీని వలన పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.చలపతిరావు చేస్తున్న కృషిని రాష్ట్ర అధికార యంత్రాంగం గుర్తించింది. ఈ విషయంను ముఖ్యమంత్రి దృష్టికి చేరటంతో శుక్రవారం హైద్రాబాద్ లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకల్లో ఆరెగూడెం ఖిపాఠశాల ప్రధానోపాధ్యాయుడు బీ.చలపతిరావును ప్రత్యేకంగా పిలిపించి సీఎం అభినందించారు. ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు ను అందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీ బి.చలపతిరావు మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో అవార్డును సీఎం చేతుల మీదుగా అందుకోవటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తన సహచర ఉపాధ్యాయలు సహాకారం తోనే ఈ అవార్డు తాను సాధించగలిగానని ఆయన చెప్పారు. తనకు సహకరించిన వారందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.




# జీఎస్టీల తగ్గింపు దేశ చరిత్రలో చారిత్రాత్మకం..

## బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి పేద, మధ్యతరగతి జీవితాల్లో వెలుగులు నింపిన మోదీ సర్కార్

*కూసుమంచి, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త) :*

56వ వస్తు సేవల పన్నుల మండలి సమావేశంలో మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు పేదల మధ్యతరగతి కుటుంబాలకు, రైతులకు వరంగా మారనున్నాయని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తెలంగాణ ప్రజలకు ముందే బతుకమ్మ, దసరా పండుగ వచ్చిందన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ పన్నుల రూపంలో ప్రజల నుండి డబ్బులూ కొల్లగొట్టి వారి జీవితాలు చీకట్లోకి నెట్టివేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. మొన్నటి వరకు జీఎస్టీ బిల్లులు పైన రాద్దాంతం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు పేద ప్రజలకు ఉపయోగపడేలా పన్నులు తగ్గింపు చేస్తే జీర్ణించుకోలేక రాష్ట్రాలకు తీవ్ర నష్టం అంటూ మళ్ళీ కొత్త పాట ఎత్తుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మోడీ ప్రభుత్వం 1 జూలై,2017, నుండి తీసుకువచ్చిన వస్తు సేవల పన్నుల బిల్లు భారతదేశంలో ఒక ఆర్థిక విప్లవం తీసుక వచ్చిందని తెలియజేశారు. వస్తు సేవల పన్నుల మండలి సమావేశంలో మోడీ ప్రభుత్వం పేద, మధ్యతగతి, రైతులకు ఉపయోగపడేలా తీసుకున్న నిర్ణయాలు సాహసోపేతమైనవని అభిప్రాయ పడ్డారు. అనేక నిత్యావసర వస్తువుల పై పన్ను తగ్గించి ప్రజలు జీవితాల్లో వెలుగులు నింపడం ఖాయమని చెప్పారు. ఏకంగా 28శాతం శ్లాబ్ ను తీసివేసి అందులోని వస్తువులను 18శాతం శ్లాబ్ లో,12శాతం శ్లాబ్ ను తీసివేసి వాటిని 5శాతం శ్లాబ్ లో చేర్చడం, అనేక వస్తువుల పై జీరో శాతం పన్నులు ఉండటం పేద ప్రజలకి ఊరటనిస్తుందని, ముఖ్యంగా రైతువారి పరికరాల పన్నులను 5శాతం శ్లాబ్ లో చేర్చడం రైతులకు ఎంతో మేలు చేస్తుందన్నారు. ఆరోగ్య సంరక్షణలో వ్యక్తిగత, ఆరోగ్య బీమా పాలసీ ల పైన 18శాతం వున్న పన్నులను పూర్తిగా ఎత్తివేసి జీరో శాతం చేయడం గర్వించదగ్గ విషయమని, ఆటోమొబైల్ రంగంలో 1200 సీసీ లోపు అన్ని రకాల కార్ల పైన 28శాతం పన్నులను 18శాతం శ్లాబ్ లో చేర్చడంతో గొప్ప నిర్ణయంగా అభివర్ణించారు. మోడీ నిర్ణయాల పట్ల భారత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఉపేందర్ రెడ్డి తెలిపారు.



# గంగదేవి చెరువులో ఘనంగా నిమజ్జనం..

## ఘనమైన పూజలు అందుకున్న బొజ్జగణప

## ఘ్యాట్ ను పరిశీలించిన భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి

## వైభవంగా కొనసాగిన శోభాయాత్ర

## అర్ధరాత్రి వరకు కొనసాగిన నిమజ్జనం

*కూసుమంచి, సెప్టెంబర్ 5 (ప్రభాతవార్త) :*

తొమ్మిది రోజులుగా ఘనమైన పూజలందుకున్న గణనాథుడు ఎట్టకేలకు పూజల అనంతరం గంగమ్మ వడికి చేరాడు. శుక్రవారం మండలంలో వినాయక విగ్రహాలను భక్తులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి ఘనంగా శోభాయాత్ర నిర్వహించి నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాన్ని మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయం ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సీడీసీ చైర్మన్ యరబోలు సూర్యనారాయణ రెడ్డి, ఎస్సై నాగరాజుతో కలిసి నిమజ్జనం ఘాట్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ నిమజ్జనం ప్రశాంతంగా జరగాలని సిబ్బందికి సూచించారు. సుమారు మండలవ్యాప్తంగా ఉన్న విగ్రహాలు 100పైచిలుకు, సూర్యాపేట జిల్లాలనుంచి కూడా విగ్రహాలు రావచ్చని ఎల్లవేళలా నిమజ్జనం పూర్తయ్యే వరకు విధులలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడకూడా చిన్న అవాంఛనీయ సంఘటన చోటుచేసుకోకుండా పకడ్బందీగా చూడాలని కోరారు. గజఈతగాళ్లు కూడా విగ్రహాలు గంగలో నిమజ్జనం చేసే సమయంలో సమయస్ఫూర్తితో వ్యవహరించాలని కోరారు. విధులలో ఉన్న పంచాయతీల కార్యదర్శులు, రెవెన్యూ, ఫైర్, పోలీస్ సిబ్బంది భక్తులను ఎప్పటికప్పుడు తరలించాలని, బారికేడ్ల వరకు రానీయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య సిబ్బంది ఏర్పాటు చేసిన మెడికల్ ప్రత్యేక క్యాంపును ఆయన సందర్శించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచుకుని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలు పంచాయతీల కార్యదర్శులు, గంగబండతండ ఉపేందర్, ఈశ్వరమాధారం సతీష్, కేశ్వాపురం అశోక్, ఎర్రగడ్డ తండా రమేష్, భగత్ వీడ్ తిరపతయ్య, ఫైర్ సిబ్బంది, రెవెన్యూ, వైద్యారోగ్య తదితర శాఖల సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సాయి, సత్యం, భిక్షం, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.



# సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులకు ఘనంగా నివాళి

*నేలకొండపల్లి,సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:*

ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుల తల్లిసావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుచిత్రపటం వద్ద ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు పగిడికత్తుల ఈదయ్య మాదిగ, విహెచ్ పిఎస్ నాయకులు కట్టేకోల వెంకటేశ్వర్లు గౌడ్ పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. సావిత్రిబాయి పూలే, మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు సిద్ధల యాకోబ్,నూకల సతీష్ ,తురక రామచంద్రం, లాలూ నాయక్,మాతంగి ప్రసాద్ దంపతులు, రాయబారపు సంజీవరావు,అంజి, నూకమాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణేష్ నిమజ్జనం

*చింతకాని ప్రభాతవార్త*

గణపతి నవరాత్రి సందర్భంగా తొమ్మిది రోజులు పూజలందుకున్న గణనాధుని నిమజ్జన కార్యక్రమాన్ని నేరడ గ్రామంలో నశ్రీ లక్ష్మీగణపతి యూత్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ.. గణపయ్య ఆశీస్సులతో ప్రతి ఇంటా సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. పూజారుల సమక్షంలో మరోసారి గణనాథుడికి పూజలు నిర్వహించి నిమజ్జన వేడుకలు చేపట్టారు. యువతీ యువకులు, పిల్లలు అనే వయో బేదం లేకుండా కోలాట నృత్యాలతో గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు బత్తుల కృష్ణమూర్తి, బత్తుల కృష్ణ, గోగుల వెంకన్న, బత్తుల శంకర్రావు, మక్కాల నాగరాజు,రాధకృష్ణ,శివాజి, పెద్దగోపి,చిన్నగోపి,బత్తుల శివనాగరాజు, ఆశోక్, తిరపతిరావు,రవి,శంకర్రావు,కనకపూడి శంకర్రావు పాల్గొన్నారు.







# ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలి

**భద్రాద్రికి తరలి వస్తున్న బొజ్జ గణపయ్యలు**

**-నేడు భారీగా తరలి వచ్చే అవకాశం**

**-పకడ్బందీ చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం**

**-250 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు**

**-అనునిత్యం సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీ**



**భద్రాచలం, ప్రభాతవార్త :**

పవిత్ర గౌతమీ నది ఉన్న భద్రాచలం వద్దకు బొజ్జ గణపయ్యలు తన మహోత్సవాలలో భాగంగా చివరి ఘట్టమైన నిమజ్జనోత్సవ కార్యక్రమానికి తరలి వస్తున్నారు. ఈ నెల 7వ తేదీన సంపూర్ణ చంద్రగ్రహణం ఉండడంతో ముందుగానే నిమజ్జనం చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర నలుమూలల నుంచి అధిక సంఖ్యలో విఘ్నేశ్వరులు భద్రాచలం దారి పట్టారు. ఈ క్రమంలో పోలీసులు ప్రత్యేక రూట్‌మ్యాప్‌ను తయారు చేశారు. విఘ్నేశ్వరుల వాహనాల వలన ట్రాఫిక్ సమస్యలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టారు. సుమారు 250 మంది పోలీసులు పట్టణ వ్యాప్తంగా, గోదావరి నది తీర ప్రాంతాల వద్ద పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. మహోత్సవాల నాటి నుంచి నేటి వరకు సుమారు 2000వేల విఘ్నేశ్వర ప్రతిమలు భద్రాద్రి రానున్నాయన్న అంచనాలతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, అపశృతులకు తావు ఇవ్వకుండా తగిన ప్రణాళికలను రూపొందించారు. కాగా నిమజ్జనం ఘాట్ వద్ద అగ్నిమాపక, నీటి పారుదల, రెవెన్యూ, గ్రామపంచాయతీ, ఆరోగ్యశాఖ, ఎన్‌డీఆర్‌ఎఫ్, పోలీసు శాఖ ల సమన్వయంతో ముందుకు సాగేలా చర్యలు తీసుకున్నారు. కాగా నిమజ్జన కార్యక్రమాలను ఎప్పటికప్పుడు జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజులు సమీక్షిస్తున్నారు. నిమజ్జనం చేసే ప్రాంతంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడంతో పాటు ప్రత్యేక నిఘా ఉంచారు. ప్రధాన వీధుల్లోని నిఘా నేత్రాలను జిల్ల పోలీసు కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేశారు. అక్కడి నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గజ ఈతగాళ్ళు , లైఫ్ జాకెట్లు, అత్యవసర సేవలను కిక్ రెస్పాన్స్ బృందాలను సిద్ధంగా ఉంచారు. నిమజ్జనం నిమిత్తం ఐదు క్రేన్‌లు, రెండ్ ఎక్స్‌కవేటర్లు, డోజర్, రెండు లాంజీలు, ఎనిమిది బోట్లు సిద్ధంగా ఉంచారు. అదేవిధంగా విద్యుత్ శాఖ అధికారులు సైతం స్నానాలఘాట్, నిమజ్జన ఘాట్‌ల వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు.

**-నిమజ్జనానికి వచ్చే దారిది ...**

సారపాక నుంచి భద్రాచలం వచ్చే మండప నిర్వహక సభ్యులు తమ వాహనాలను నూతన బ్రిడ్జి మీదుగా తీసుకుని వచ్చి అంబేద్కర్ సెంటర్ మీదుగా కూనవరం రోడ్డుకు మలిపి అదే రోడ్డులో గల డిగ్రీ కళాశాల పక్కన ఉన్న సందులో గోదావరి కరకట్ట మీదుగా నిమజ్జనం ఘాట్‌కు చేరాలి.

ఎటపాక మీదుగా వచ్చే వాహనాలు నేరుగా కూనవరం రోడ్డు మీదుగా వచ్చి డిగ్రీ కళాశాల పక్కన ఉన్న సందులో గల కరకట్ట మీదుగా నిమజ్జనం ఘాట్‌కు తీసుకుని వచ్చి అక్కడ ఉన్న వాహనం క్రేన్‌ల సహాయంతో వాహనంపై ఆశీనులు అయిన తమ తమ విఘ్నేశ్వర ప్రతిమలను అధికారుల సూచించిన స్థలంలో దింపి అధికారులకు అప్పజెప్పాలి.

**-నేడు మద్యం దుకాణాలు బంద్**

నేడు విఘ్నేశ్వర నిమజ్జనోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం 6 గంటల నుంచి ఆదివారం 6 గంటలకు మద్యం దుకాణాలు మూసివేయాలని పట్టణ సీఐ నాగరాజు, ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సీఐ రహీమున్నీసాభేగంలు ఆదేశించారు.

ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు ఇవ్వకుండా ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఎవరైనా అత్యుత్సాహం ప్రదర్శించి గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# గణేష్ నిమజ్జన కార్యక్రమానికి సర్వం సిద్ధం

**- కొత్తగూడెం సూపర్ బజార్ సెంటర్ లో భారీ స్వాగత వేదిక ఏర్పాటు**



**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**

గత నెల 27 వ తేదీన ప్రారంభం అయిన వినాయక చవితి ఉత్సవాలు నేడు నిమజ్జన కార్యక్రమంతో ముగియనున్నాయి. జిల్లా నలుమూలల నుంచి మాత్రమే కాకుండా ఖమ్మం, నల్గొండ తదితర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున విగ్రహాలు భద్రాచలం గోదావరి నది తీరానికి తరలి రానున్నాయి. ఇందుకోసం అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భారీ క్రెన్లు, గజ ఈత గాళ్ళను సిద్ధంగా ఉంచారు. శనివారం అర్ధరాత్రి వరకు ఈ కార్యక్రమం నిర్విరామంగా కొనసాగనుంది. జిల్లా కలెక్టర్ జీతేష్ పటేల్ నేతృంలో అధికార యంత్రాంగం ఇందుకు సంబందించిన ఏర్పాట్లలో నిమగ్నమైంది. జిల్లా కేంద్రం కొత్తగూడెం పట్టణంలో విశ్వ హిందూ పరిషత్, గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సూపర్ బజార్ సెంటర్ వద్ద భారీ స్వాగత వేదిక ఏర్పాటు చేశారు. గత 40 ఏళ్లుగా ఈ అనవాయితీ కొనసాగుతుంది. ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయం కొనసాగిస్తూ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఉత్సవ కమిటీ అధ్యక్షులు లక్ష్మన్ మీడియకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు.

శనివారం సాయంత్రం 4 గంటలకు ప్రకాశం స్టేడియంలో గణపతికీ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అక్కడి నుంచి శోభా యాత్రగా బస్ స్టాండ్ నుంచి సూపర్ బజార్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద స్వాగతం అందుకుని నిమజ్జనం నిమిత్తం భద్రాచలం బయలుదేరుతాడని వివరించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరు కానున్నారు. పెద్ద సంఖ్యలో హాజరు కావాలని అయన పిలుపునిచ్చారు..



# నూతన డైరెక్టర్ మోకాళ్ల తిరుమలరావుకు ఘన సన్మానం

**కొత్తగూడెం, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**



సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ (ఏబీకేఎంఎస్ బీఎంఎన్ ) ఆధ్వర్యంలో సింగరేణి సంస్థలో డైరెక్టర్ (ఈఅండ్ఎం)గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మోకాళ్ల తిరుమల రావును ఆయన ఛాంబర్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ .. సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి, సురక్షిత ఉత్పత్తి మరియు ఉత్పాదకత పెంపుతో పాటు కార్మికుల సంక్షేమ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషించేందుకు మోకాల తిరుమల రావు ముందుండాలని మేము ఆకాంక్షిస్తున్నాము. సింగరేణి ప్రాంతంలో చిన్న కుటుంబంలో జన్మించి, కష్టపడి ప్రతిభతో ఉన్నత స్థానాన్ని అధిరోహించిన ఆయన గారి విజయం అనేక పేద, చిన్న కుటుంబాలకు ఆదర్శప్రాయమైంది. ఈ సందర్భంలో ఆయనకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో టి.ఎస్. పవన్ కుమార్, బి. రామ్ సింగ్, బి. సుందర్, రంజిత్, అశోక్, రఘురాం, లచ్చిరాం, ఠాగూర్, రవీందర్, ఇనపనూరి నాగేశ్వరరావు, నిర్మల రాకేష్, సాగర్, విజయ్, కొమ్ము నాగేశ్వరరావు, వినోద్, అశ్విని, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# సర్వ మానవాళికి విశ్వ కారుణ్యమూర్తి మహమ్మద్ ప్రవక్త

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

**కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 - ప్రభాతవార్త:**





మహమ్మద్ ప్రవక్త సకల మానవాళికి కారుణ్యం అని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాఅన్నారు. శుక్రవారం అంజుమన్ వెల్ఫేర్ సొసైటీ, ఐలే సున్నత్ వల్ జమాత్, రైల్వే మస్జిద్ కమిటీ కలిసి మహమ్మద్ ప్రవక్త జన్మదిన సందర్భంగా కొత్తగూడెం జిల్లా ఏరియా ఆసుపత్రిలో, రామవరం మాతా శిశు ఆసుపత్రిలో పేషెంట్లకు ఫ్రూట్స్ పంపిణీ కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా పాల్గొని వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్‌జే చైర్మన్ రజాక్, ఏడబ్ల్యూఎస్ అధ్యక్షులు అమీర్ ఖాద్రి, ఖాజా బాబా, కరీం ఖాద్రి, హుస్సేన్, యూసుఫ్, ఖమర్, బాబు జాని ఖాన్, జమాల్, అక్బర్, నయీామ్, , యాసీన్, అన్వర్ ఖాద్రి, యాకూబ్ ఖాద్రి, షఫీ ఖాద్రి , మహబూబ్ ఖాద్రి, శమీయుద్దీన్, యూసుఫ్, మజీద్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మొహమ్మద్ ప్రవక్త ఆశయాల సాధనే ప్రతి ముస్లిం ప్రధాన లక్ష్యం కావాలి

**- జామే మజిద్ కమిటీ అధ్యక్షులు ఎం డి. ఫయాజ్ ఉల్ హుస్సేన్**

**- పాల్వంచ లో ఘనంగా మీలాదున్నబి వేడుకలు**

**- ఉహించని రితిలో శాంతి ప్రదర్శన**

**- పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:



మొహమ్మద్ ప్రవక్త ఆశయాల సాధనే ప్రతి ముస్లిం ప్రధాన లక్ష్యం కావాలని, ఉర్ధూ ఘర్ చైర్మన్, జామే మజిద్ కమిటీ అధ్యక్షులు ఎం డి. ఫయాజ్ ఉల్ హుస్సేన్ అన్నారు. మొహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా శుక్రవారం పట్టణ పరిధి లోగల అబ్దుల్ కలాం టవర్ కు సమీపంలో ఉన్న జామే మసీద్ లో మిలాదున్నభి వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం చేసే ప్రత్యేక నమాజుల అనంతరం పట్టణంలో ఉన్న పలు మజీద్‌లకు చెందిన ముస్లింలు ప్రధాన మజీద్ అయిన జామే మజీద్‌కు చేరుకొని ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో సుమారు పది కిలోమీటర్ల మేరకు జులుసే మొహమ్మది (శాంతి ప్రదర్శన) నిర్వహించారు. జామే మజీద్ మోలానా సర్ఫరాజ్ ఆలం ఖాద్రి ఆధ్వర్యంలో, జామే మసీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఫయాజ్, ఇబ్రహీంల నేత్రుత్వంలో భారీ శాంతి ప్రదర్శన నిర్వహించారు. స్థానిక జామే మజీద్ నుండి ప్రారంభమైన శాంతి



ప్రదర్శన శాస్త్రీ రోడ్డు, అప్సరా సెంటర్, రాజీవ్ గాంధీ కూరగాయల మార్కెట్, బస్టాండ్, బీసీఎం రోడ్, అంబేద్కర్ సెంటర్, కిన్నెరసాని రోడ్ మీదుగా ప్రదర్శన తిరిగి మజీద్ కు చేరుకుంది. ఈ సందర్భంగా నటరాజ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన వేదిక వద్ద ఫయాజ్ మాట్లాడుతూ... సుమారు 1500సంవత్సరాల క్రితం మొహమ్మద్ ప్రవక్త జన్మించారని అన్నారు.ఆ నాడు ఉన్న పరిస్థితులకు అనుగుణంగా, మేసులు కుంటూ, వక్రమార్గన వెళుతున్న ఎందరిని సక్రమార్గన నడిపించిన ధీశాలి ప్రవక్త అన్నారు. బానిసను సోదరుడిగా చూడమని, వారిని విముక్తి చేయటం గొప్ప పుణ్య మని ప్రవక్త బోదించారన్నారు. మొహమ్మద్ ప్రవక్త కేవలం ఆధ్యాత్మిక నాయకుడే కాదు, సమాజ నిర్మాత కూడ అన్నారు. అంతే కాకుండా భిన్న మతాలు, వర్గాలు కలిసి కట్టుగా జీవించగలరని ఆయన ఆచరణలో నిరూపించ గాలిగారన్నారు.అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త సమాజానికి చేసిన బోధనలు కేవలం ముస్లింలకే పరిమితం కావని, అవి సర్వ మానవళి అందరికి వర్తిస్థాయన్నారు. మానవళి విమోచకుడిగా, నాయ్యం, సమానత్వం, దయ, కరుణలకు ప్రతి రూపంగా ప్రవక్త 1500 సంవత్సరాల క్రితం జన్మించారన్నారు. మానవులందరు దేవుని దృష్టిలో సమానులే, ఎవరికీ ఎవరిపై ఎలాంటి అదిఖ్యత లేదని నిరూపించిన వ్యక్తి ప్రవక్త అన్నారు. అయన యూద్దాన్ని కాకుండా శాంతిని ప్రొచాహించేవారని అన్నారు. ఈ కార్యక్రమం లో మజీద్ కమిటీ కార్యదర్శి ఎం డి ఇబ్రహీం ఖురేషి, కోశాధికారి ఎస్ కె మీరా సాహెబ్, వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ హుస్సేన్, ఉపాధ్యక్షులు ఎం డి. జైనుల్లా బుద్దీన్, కమిటీ భాద్యులు ఎండి అక్బర్, రహీం, మోలానా, మస్తాన్, పలు మసీదులకు చెందిన మోజన్లు, ఇమాములు, ముస్లిం యూత్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి ప్రదర్శన సాఫీ గా సాగేందుకు సహకరించిన పాల్వంచ పోలీస్ అధికారులకు, సిబ్బందికి కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

# సెంట్రల్ వర్క్‌షాప్, మెయిన్ హాస్పిటల్‌ను పరిశీలించిన ఈడీ

కొత్తగూడెం, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:



సింగరేణి సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్‌మెంట్) చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి. వెంకన్న జాదవ్ కొత్తగూడెంలోని సెంట్రల్ వర్క్‌షాప్, సింగరేణి ప్రధాన ఆసుపత్రిని శుక్రవారం నాడు సందర్శించి సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సెంట్రల్ వర్క్ షాప్ లోని నిర్వహణా విధానాలు, మెటీరియల్ మేనేజ్‌మెంట్, భద్రతా చర్యలు, కార్యకలాపాల అమలు పద్ధతులను పరిశీలించి, అధికారులతో, సిబ్బందితో సమావేశమై విధి నిర్వహణలో పారదర్శకత, సమర్థత, క్రమశిక్షణ ప్రతి దశలో పాటించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు.సెంట్రల్ వర్క్ షాప్‌లో తన పరిశీలనలో గమనించిన అంశాలను ప్రస్తావిస్తూ మెరుగుదలకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమయపూర్వక మెయింటెనెన్స్, సమర్థవంతమైన మానిటరింగ్, బాధ్యతాయుతమైన పనితీరుతో మాత్రమే నాణ్యతా ప్రమాణాలు సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు.అనంతరం సింగరేణి ప్రధాన ఆసుపత్రి లోని సిటి స్కాన్, క్యాజువలిటీ వార్డులను సందర్శించి మెయిన్ ఆసుపత్రిలోని మెడికల్ పరికరాలను మరియు మందుల లభ్యతను అదే విధముగా ఉద్యోగులకు అందించే వైద్య సదుపాయాలగురించి గురించి సిఎంఓ మరియు సంబంధిత డాక్టర్లను అడిగి తెలుసుకొని ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవల ను మెయిన్ ఆసుపత్రి నందే అందించేందుకు చేపట్టవలసిన చర్యల గురించి సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్ గారికి సలహాలను సూచించారు. సింగరేణి సంస్థలో సమర్థత, విజిలెన్స్ మరియు కార్యకలాపాల క్రమశిక్షణను మరింత బలపరచాలని స్పష్టంగా తెలియజేసారు.ఈ సందర్శనలో జిఎం (ఈ ఎం) ఎన్.దామోదర్ రావు, సిఎంఓ ఆర్.కిరణ్ రాజ్ కుమార్, ఏజిఎం మెయిన్ వర్క్శాప్ రాజీవ్ కుమార్, ఏసిఎంఓ ఎం.ఉష, డివై.సిఎంఓ సునీలా, ఎస్ఈ(ఈ ఎం) జి.ఉమా మహేశ్వర రావు, విజిలెన్స్ అధికారులు తదితర అధికారులు పాల్గొన్నారు.



# జీఎస్టీ ధరల తగ్గింపుపై భద్రాచలం బీజేపీ పాలాభిషేకం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త ::

నిత్యావసర వస్తువులు, మెడిసిన్స్, ఎలక్ట్రానిక్స్, ఇన్సూరెన్స్ తదితర విభాగాల్లో జీఎస్‌టీ ధరలు తగ్గించడంతో ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ భద్రాచలం బస్ స్టాండ్ సెంటర్‌లో బీజేపీ కార్యకర్తలు ప్రధానమంత్రి నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కుంజా ధర్మా రావు మాట్లాడుతూ.:ప్రధాని మోడి నాయకత్వంలో దేశం ముందుకు సాగుతున్న బిళిగి సంస్కరణలు పేద మరియు మధ్యతరగతి ప్రజలకు నేరుగా లాభం చేకూరుస్తున్నాయని, ఔషధాలు, లైఫ్ మరియు హెల్త్ ఇన్సూరెన్స్, టీవీలు వంటి వినియోగ వస్తువులపై పన్ను తగ్గించడం ద్వారా సామాన్యులకు ఉపశమనం లభిస్తోందని, ఈ సంస్కరణలు విజయదశమి కానుక లాంటివని, రైతు సంక్షేమమే దేశ సంక్షేమం అన్న సిద్ధాంతంతో బీజేపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు ముత్యాల



శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నిడదవోలు నాగబాబు, మండల ప్రధాన కార్యదర్శులు చెల్లుబోయిన వెంకన్న, మండల ఉపాధ్యక్షులు ముత్యాల చంద్రశేఖర్, శేర్ శ్రీను, పార్టీ సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, పి.సి. కేశవ్, ఓబీసీ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, బూత్ అధ్యక్షులు గంగులకుర్తి రామచారి, గార్లపాటి శ్రీను, దురుసోజు పాండురంగాచారి, కార్యకర్తలు కోదుమూరి సాయి, జొన్నదుల రాజేశ్వరావు, ఐటీసీ డిస్ట్రిబ్యూటర్ భద్రంగారు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు కోనేరు సోదరులు...

**- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన అన్నదమ్ములు**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:



కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని కూలీలైన్‌లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవ మండపాలను సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని), కొత్తగూడెం క్లబ్ కార్యదర్శి కోనేరు పూర్ణచంద్రరావు శుక్రవారం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు నిర్వహించుకునేందుకు మండపానికి వచ్చిన భక్తులను మర్యాదపూర్వకంగా పలకరించి కుశల ప్రశ్నలు వేశారు. కూలీ లైన్ కు చెందిన మాజీ కౌన్సిలర్ రావి రాంబాబుతో కలిసి వినాయక మండపంలు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. అనంతరం మండప నిర్వహకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమం చేయడం అనేది మహాభాగ్యమని, ఇలాంటి ఉత్సవాల సందర్భంలో భక్తులు ఆ అన్నదానాన్ని స్వీకరించడం మంచిదన్నారు.

# పట్టభద్రులైన కారుణ్య వారసులకు గ్రేడ్ 3 క్లర్క్ పోస్టులు

**- ఏఐటీయూసీతో ద్వైపాక్షిక ఒప్పందం చేసుకున్న సింగరేణి**

కొత్తగూడెం, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:

సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరాం ఆదేశాల మేరకు సింగరేణి యజమాన్యం, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) మధ్య ద్వైపాక్షిక ఒప్పంధంజరిగింది. గని ప్రమాదాల్లో మరణించిన ఉద్యోగుల వారసులకు ఇచ్చే కారుణ్య నియామకాల్లో పట్టభద్రులైన అభ్యర్థులకు క్లరికల్ గ్రేడ్3 పోస్టులను ఇవ్వడానికి యాజమాన్యం అంగీకరించిన నేపథ్యంలో సంస్థ సీఎండీ బలరాం, డైరక్టర్(పా) గౌతమ్ పొట్రు ఆదేశాల మేరకు శుక్రవారం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవితా నాయుడు ఛాంబర్ నందు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘమైన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో యాజమాన్యం ద్వైపాక్షిక ఒప్పందం చేసుకుంది. 2009 లో జారీ చేసిన సర్క్యులర్ ప్రకారం టెక్నికల్ డిగ్రీలైన మైనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్ ఇంజినీరింగ్, డిప్లొమా(మైనింగ్ / మెకానికల్/ ఎలక్ట్రికల్), ఐటీఐ(ఎలక్ట్రికల్/ ఫిట్టర్/ వెల్డర్) కోర్సుల తో పాటు తాజాగా ఈ ద్వైపాక్షిక ఒప్పందం ప్రకారం డిగ్రీ అర్హతను కూడా చేర్చి గ్రేడ్ 3 క్లర్కు ఉద్యోగాలను కల్పించడానికి నిర్ణయించడం జరిగింది. అయితే గని ప్రమాధం లో మరణించిన ఉద్యోగి కుటుంబంలో అర్హులైన టెక్నికల్ డిగ్రీ ఉన్న వారసులు లేనిపక్షంలోనే ఏదైనా డిగ్రీ అర్హత ఉన్న వారిని గ్రేడ్



3 క్లర్కు పోస్టు కు అర్హత కలిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.సంస్థలో గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల లభ్యతను బట్టి కంపెనీ వీరికోసం నిర్వహించే ప్రత్యేక పరీక్షలో డిగ్రీ అర్హత గల వారసులు పాల్గొనాల్సి ఉంటుందని పరీక్షలో పాసైన వారు మాత్రమే గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల నియామకానికి అర్హత సాధిస్తారు. గ్రేడ్ 3 క్లర్కు పోస్టుల అర్హత పరీక్షలో ఉత్తీర్ణులు కాని వారసులను క్యాటగిరి ఒకటి జనరల్ అసిస్టెంట్ గా గుర్తిస్తూ ఉద్యోగ అవకాశం కల్పించడం జరుగుతుంది.ఈ కార్యక్రమం లో సింగరేణి యజమాన్యం తరపు న జిఎం(పర్సనల్) ఐఆర్ పిఎం శ్రీమతి కవితా నాయుడు, జిఎం(యూజి) వై.రాఘు రామి రెడ్డి, జిఎం(హెచ్ఆర్‌డి) వెంకట రామి రెడ్డి, జిఎం(సివిల్) డి.వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం (ఏఐటియుసి) తరపున అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రటరీ కే.రాజ్ కుమార్, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ జనరల్ సెక్రటరీ లు కే.సారయ్య, వై.వి.రావు, ఏజిఎం(పర్సనల్) కే.అజయ్ కుమార్ మరియు ఏఐటియూసి కేంద్ర ఉపాధ్యక్షులు వంగ వెంకట్, కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్.రమణ మూర్తి పాల్గొన్నారు.

## కార్మిక హక్కులు రక్షిస్తేనే కొమరయ్యకు మనమిచ్చే ఘన నివాళి

**- కొమరయ్య పోరాట స్ఫూర్తితో హక్కులు కాలరాసే కేంద్రంపై ఉద్యమించాలి**

**- వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు, ఎమ్మెల్యే కూనంనేని**

కొత్తగూడెం, సెప్టెంబర్ 5 – ప్రభాతవార్త:



ఎన్నో పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్నసాధించుకున్న హక్కులను రక్షించుకుంటూ, నూతన హక్కులు సాధించుకుంటేనే యూనియన్ కొమురయ్యకు మనమిచ్చే ఘన నివాళి అని, ఆ దిశగా యూనియన్ కార్యకర్తలు కార్మికుల పక్షానిలబడి పోరాడాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ మాజీ ప్రధాన కార్యదర్శి, యూనియన్ వ్యవస్థాపక సభ్యులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు మనుబోతుల కొమురయ్య 29వ వర్ధంతిని ఏఐటియుసి, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం వద్ద కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం రుద్రంపూర్ ఏరియాలో నూతనంగా ఏర్పాటుచేసిన కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం యూనియన్ కొత్తగూడెం బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కార్మికవర్గానికి కొమురయ్య చేసిన



సేవలు చిరస్మరణీయమని, నేడు కార్మికులు అనుభవిస్తున్న ప్రతి హక్కు వెనుక కొమురయ్య పోరాటం, త్యాగం ఉందని కొనియాడారు. సింగరేణిలో ఎనిమిది గంటల పనివిధానాన్ని సాధించిన ఘనత కొమురయ్యదేనన్నారు. విచ్చలవిడిగా కొనసాగుతున్న కాంట్రాక్టు విధానాన్ని కొమురయ్య పోరాటాల ఫలితంగానే వెనక్కు పంపించగలిగాడని, ఆనాడు బావుల్లో పనిచేసే మహిళా కార్మికులకు సర్ఫేస్ ఉద్యోగాలు కల్పించడంలో, పది సంవత్సరాలలోపు పిల్లలతో పనిచేయించుకునే విధానాన్ని వ్యతిరేకించిబాల కార్మిక వ్యవస్థకు అనాడే స్వస్తిపలికించాడని కొనియాడారు. రేగే, జాదవ్ కమిటీల ద్వారా, ముజుందార్, దాస్గుప్తా, రఘునాథ్ రెడ్డి అవార్డుల ద్వారా, పలు జాతీయ వేతన ఒప్పందాలు, సమ్మెపోరాటాల ద్వారా కార్మికులకు ఎన్నో హక్కులు సాధించిపెట్టిన ఘనత కేవలం కొమురయ్యకే దక్కుతుందని పేర్కొన్నారు. నేటి పాలకులు, యాజమాన్యాలు తిరోగమనరీతిలో పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ కాంట్రాక్టీకరణ, ప్రైవేటీకరణవైపు పయనిస్తూ కార్మికులను కష్టాల్లోకి నెట్టుతున్నారని, వారి విధానాలకు చరమగీతం పాడటానికి సంఘటితంగా పోరాడాలని పిలుపునిచ్చారు. వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరగబోయే పోరాటాలు, ఉద్యమాల్లో కార్మికులు పాల్గొని సింగరేణి సంస్థను కాపాడుకోవాలని, కార్మిక హక్కులను కాలరాస్తున్న కేంద్రంపై తిరగబడి హక్కులు, చట్టాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్, ఉప ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, కేంద్రకమిటీ నాయకులు జి వీరాస్వామి, వైవి రావు, జి వీరాస్వామి, వంగ వెంకట్, వి. మల్లికార్జున్, ఎస్ వి రమణమూర్తి, ఎస్ సుధాకర్, జె గట్టయ్య, సలిగంటి శ్రీనివాస్, వాసిరెడ్డి మురళి, కందుల భాస్కర్, కిష్టాఫర్, ఎస్ నాగేశ్వరరావు, సముద్రాల సుధాకర్, హుమాయూన్, కృష్ణయ్య, సందెబోయిన శ్రీనివాస్, తోట రాజు, కొమురయ్య కుటుంబ సభ్యులు డాక్టర్ శైలజ, సాత్విక్, పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న సుధాకర్

కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:




కల్లూరు మండలం చెన్నూరు లోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న దంతాల సుధాకర్ రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికై హైదరాబాదులోని శిల్పకళ తోరణం లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలలో భాగంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రేవంత్ రెడ్డి సుధాకర్ కు ఉత్తమ అవార్డు ప్రశంసా పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయ సంఘాల వారు మాట్లాడుతూ బడిబాట ప్రచారం కార్యక్రమం, నూతన విద్యార్థులను చేర్పించుట, కోవిడ్ సమయంలో పలు జాగ్రత్తలు, సూచనలు, ఉత్తమ విద్య బోధన, విద్యార్థులకు పలు అంశాలపై మండలంలో ఉమ్మడి రాష్ట్రాల జిల్లాలలో ద్విచక్ర వాహనంపై మైక్ ప్రచారం చేస్తూ అవగాహన కార్యక్రమాలను చేయడంతో జిల్లా రాష్ట్రస్థాయి అవార్డులను అందుకోవటంతో పాటు, పలువురు అధికారులు అభినందిస్తూ హర్షిస్తూ పిఆర్టియు, యుటిఎఫ్ తో పాటు పలు ఉపాధ్యాయ సంఘాల వారు, మండల ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.

## విలేకరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

కల్లూరు, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:



కల్లూరు మండల పరిధిలోని లింగాల గ్రామంలో విలేకరి వేము మోహన్ 39 అనారోగ్యంతో గత కొద్ది రోజులుగా చనిపోవడంతో కుటుంబం అనాధగా మారింది. 10 సంవత్సరాల లోపు పిల్లలు అనాధలుగా మారి దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారు. మోహన్ గత నాలుగు సంవత్సరాలుగా పలు పత్రికలలో పనిచేస్తూ పేదలకు ప్రజలకు కలం కార్మికులుగా పనిచేస్తూ సేవలందిస్తూ అనారోగ్యంగా మృతి చెందడంతో నిరుపేదగా దిక్కులేని పరిస్థితిలో ఉన్నారు. అతనికి పాప మూడో తరగతి ,బాబు ఐదో తరగతి చదువుతున్నారు. వారికి ఎలాంటి ఆస్తులు లేక పోవడంతో కనీసం ఇల్లు



కూడా లేక రేకుల షెడ్డులో నివసిస్తున్నారు. ఆ ఇద్దరు పిల్లలకు ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందించి ఆదుకోవాలని పలు రాజకీయ పార్టీలు ప్రజాప్రతినిధులు, ప్రజా సంఘాలు వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. భార్య కూడా చిన్నపాటి కూలి పనులకు వెళ్తూ జీవనానికి కొనసాగిస్తూ ఉంది. అతి పేదరికం కడుదయ నీయ పరిస్థితుల్లో కుటుంబం, ఉండటంతో ప్రభుత్వం మరియు దాన దాతలు ఆదుకొని కుటుంబానికి ఆర్థికమైన సహాయాన్ని అందించి ఆదుకోవాలని పలువురిని కోరుతున్నారు.

## సింగరేణి పితామహుడు కామ్రేడ్ కొమరయ్య..

**- కార్మికుల హక్కుల రక్షణ కోసం పోరాడిన ధన్యజీవి: దండు**

సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

కార్మిక హక్కుల సాధన కోసం సింగరేణి రక్షణ కోసం పోరాడిన దన్య జీవి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ అన్నారు. కామ్రేడ్ కొమురయ్య 29వ వర్ధంతిని ధారా భీమయ్య అధ్యక్షతన సత్తుపల్లి జెవిఆర్ ఓసీలో శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సింగరేణి కార్మికుల హక్కుల కోసం చట్టాల కోసం హక్కుల రక్షణ కోసం తన తుది శ్వాస వరకు పోరాడి నా మహోన్నత వ్యక్తి సింగరేణికే పితామహుడు లాంటి గొప్ప దర్శి నికుడు కామ్రేడ్ మనుబోతుల కొమరయ్య అని ఇంటిపేరునే యూనియన్ మార్చుకొని జీవితాంతం సింగరేణి కార్మికుల హక్కుల కోసం పోరాడిన మహనుభావుడనిదండు ఆదినారాయణ అన్నారు. యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ ఏర్పడిన నాటి నుంచి కార్మిక హక్కుల కోసం కార్మికుల సంక్షేమం కోసం పోరాడి నష్టాల బాటలో ఉన్న సింగరేణి సంస్థను చంద్రబాబు ప్రభుత్వం లో ప్రైవేట్ సంస్థలకు అప్పగించడానికి ప్రయత్నిస్తే ఆనాటి కొమరయ్య కేవల్ మహేంద్ర లాంటి యోధులు చంద్రబాబుతో పోరాడి కంపెనీని లాభాలు బాట పట్టించి పది శాతం బోనస్ తెచ్చిన గొప్ప యోధులని అదేవిధంగా దిగిపోయిన కార్మికులకు పెన్షన్ తీసుకొచ్చి కార్మికుల పాలిట వరంగా మారిన పెన్షన్ విధానాన్ని తీసుకురావడంలో వారు కీలక పాత్ర పోషించారని ఇంకా ఈ సింగరేణిలో కార్మికుల కోసం కార్మిక హక్కుల కోసం పోరాడి సింగరేణి నిలబెట్టి నా వారిలో కామ్రేడ్ కొమరయ్య ముందు వరుసలో ఉంటారని ఆయన ఆదర్శంగా తీసుకొని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా పోరాడి సింగరేణి సంస్థను కాపాడుకోవడమే కామ్రేడ్ కొమర య్యకు ఘనమైన నివాళి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో జేవిఆర్ ఓసి ఫిట్ సెక్రెటరీ జి నరసింహారావు కోశాధికారి నరసింహారావు అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ ఉపేంద్ర చారి ఐఎన్టిసి నాయకులు హెచ్ ఎం ఎస్ నాయకులు ఏఐటీయూసీ నాయకులు పాలకుర్తి వీరయ్య రాజశేఖర్ ఏఐటీయూసీ నాయకులు భరణి కిషోర్ కార్యదర్శి జాడి రవి కంచ శ్రీనివాస్ డి నరసింహారావు బాలసుబ్రమణ్యం వీరభద్రరావు మధు రాంబాబు బి శ్రీనివాస్ శంకర్ నాగేశ్వరరావు వివి రమణ సాంబశివరావు మహేష్ శ్యామ్ వెంకటేశ్వర్లు హజ్మత్ మధు కుమార్ ఎస్ వెంకటేశ్వర్లు అల్లి శ్రీనివాస్ పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం చేసిన బిజెపి...

సత్తుపల్లి సెప్టెంబర్ 5 ప్రభాతవార్త:

కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ ప్రజలకు జి ఎస్ టి విషయంలో తీపి కబురు అందించిన సందర్భంగా సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు బాణోతు విజయ్ ఆధ్వర్యంలో సత్తుపల్లి పట్టణంలోని బోస్ బొమ్మ సెంటర్లో ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి శుక్రవారం బిజెపి నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ లుమాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలకు మధ్యతరగతి ప్రజలకు తీపి కబురు అందించిందన్నారు. పేద ప్రజలు ఉపయోగించి వస్తువులపై అసలు జీఎస్టీ లేకుండా మధ్యతరగతి ప్రజలు ఉపయోగించే వస్తువులపై 18 శాతం నుండి 5 శాతానికి, 28 ఉన్న వస్తువంలపై 18శాతం తగ్గించడం జరిగిందన్నారు . అంతేకాక విద్యారంగంలో ఇన్సూరెన్స్ రంగంలో ఉన్న అన్ని వస్తువులపై జీఎస్టీ ని పూర్తిగా ఎత్తివేయడం జరిగిందన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజలమధ్య తరగతి ప్రజల పక్షపాతిక వ్యవహరించడం జరుగుతుందన్నారు. ఇంత



జీఎస్టీని తగ్గించిన నరేంద్ర మోడీ కి ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్ లకి భారతీయ జనతా పార్టీ సత్తుపల్లి నియోజకవర్గం తరపున వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాజీ మట్ట ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆవంత నాగస్వామి, పరసా రాంబాబు, మాజీ మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మంద శివ యాదవ్, వేంసూర్ మండల అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి, మాదిరాజ్ శ్రీనివాస్, మెరుగు శేషగిరిరావు, లక్ష్మీ, శారద,సత్యవతి,దుర్గా రాణి, సాయి వర్ధన్, బండి ఆంజనేయులు, ఆచంటి సుబ్రహ్మణ్యం, నాగరాజు,గణేష్, కార్తీక్ యాదవ్,సాయి,పాకనాటి హరిబాబు. తదితరులు పాల్గొన్నారు.